# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



కాకినాడ | సంపుటి:01 | సంచిక:10 | శనివారం | జనవరి 11, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# ప్రాణాలు పోసేవారిని డాక్టర్ అంటారు..



## పిండాలను కరిగించే వారిని ఏమంటారు..?





-పొట్టలోనే బిడ్డను చంపేసిన ఆర్ ఎంపీ ఎవరు..?

-ప్రకృతి ఇచ్చిన అక్క.. పోరంబోకు తమ్ముడి కోసం పాట్లు

-పాడు పని చేసి పూసుపోని మాటలు చెబుతుంటే..

-ఆ పోరంబోకు పాపాలలో ఈ ప్రకృతి అక్క కు వాటాలున్నయా..

-పచ్చని సంసారాల్లో పుండు పేట్టేది ఇందుకేనా ..

-పది లక్షల బేరం లో ఈమె పాత్రేమిటీ..

-పచ్చని మనసులో పుండు బెట్టి చిలక పలకులు పలుకుతుంటే ..

-ఇన్ని పాపాలు చేసే ఆ పోరంబోకు పైకి పోయాడా..

-

ఈ పోరంబోకు కు కూడా పరువు ఉంటుందా..

-ఇవన్నీ చూస్తుంటే పరువుకే పరువు పోదా...

-ఏమిటీ ప్రకృతి అక్క పోరంబోకు తమ్ముడి పరువు గోల...

ప్రజాభూమి పాఠకులకు ప్రేక్షకులకు,మిత్రులకు శ్రేయోభిలాషులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతి పండుగ పల్లెల్లో పట్టణాల్లో ఎంత బాగా చేసుకుంటారో అందరికి తెలిసిందే అయినా సంక్రాంతి పండుగ లో హరిదాసులు అలరించే కథ ఎంత అందంగా ఉంటుందో ఈ ఆర్ ఎంపి ,ప్రకృతి అక్క పోరంబోకు తమ్ముడి కథ కూడా చాలా ఆసక్తి గా ఉంటుందని ఆశిస్తూ... ఇక కథలోకి వెళ్దాం... ఎంతో కొంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ఒక విచిత్రమైన కథ ఒకటి చోటు చేసుకుంది. ఒక గొప్పింటి అమ్మాయి మరి రాజులు సామంతులు కుటుంబం కాకపోయినా తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి తల్లి ఇంటి ఇల్లాలు. అయితే అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కూతురికి చిన్న వయస్సులోనే ఒక సాంప్రదాయ కుటుంబలోని అబ్బాయికి ఇచ్చి వివాహం చేశారు.వారిరువురు అన్యోన్య దాంపత్యానికి ఇద్దరు మగ సంతానము కలిగారు.భార్య పిల్లలతో ఆ అబ్బాయి ఇతర రాష్ట్రాల లో ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తూ భార్యను ఉన్నత చదువులు చదివిస్తే ఆ అమ్మాయి కూడా మంచి ఉద్యోగం సంపాదించి సంసారము చక్కగా చేసుకుంటూ ఉండగా అమ్మాయి కి అనుకోని అవకాశాలు రావడం తో భర్త పిల్లలు కు దూరంగా తప్పని పరిస్థితి ల్లో ఇతర దేశాల కు వెళ్ళవలసి వచ్చింది.ఇలా కొంత కాలం గడిచాక భర్త పిల్లలు దూరంగా ఉండి సంపాదన చూసుకుంటే ఏమి ఉపయోగం సరే సొంత దేశానికి వెళ్లి భర్త పిల్లలతో ఉంటూ ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ జీవిద్దామని స్వదేశానికి తిరిగి వచ్చింది.అలా తిరిగి వచ్చిన కొన్ని నెలలకు కాపురం లో కలహాలు మొదలై భార్య భర్తలు వేరుగా జీవించే స్థాయికి వెళ్లి పోయారు.

ఇక్కడ అమ్మాయి ఎక్కువ చదువుకోవడం క్షనికావేశంతో ఆనందం వచ్చినా దుఃఖం వచ్చిన తట్టుకోలేని మనస్తత్వం ఉండటం కారణం వయస్సు రిత్యా అలా కాపురం లో ఏర్పడిన చిన్న అగాధం తో తనను తాను రుజువు చేసుకునే ప్రయత్నం లో ఒక గొప్ప వేదిక లోకి అడుగు పెట్టింది.అయితే ఆ రంగం ఎంత గొప్పదో ఆ రంగంలో ఉన్న వారిలో కొంత మంది అత్యంత నీచమైనా భావజాలం గల వారు ఉన్నారు.సరే తనకెందుకు అని తను ఎంచుకున్న రంగంలో రాణిస్తున్న సందర్భంలో ఒక నిజమైన పోరంబోకు కుటుంబం నుంచి వచ్చిన కుటుంబ విలువలు లేకపోయిన అత్యంత సంపన్న కుటుంబం నుంచి వచ్చి ఈ రంగమే కాదు ఏ రంగమైన సరే రాణించాలంటే తన తరువాతే అని వాడు లేచినది మెదలు నిదుర పోయే వరకు నరాలకు రంగునీళ్లు లేక పోతే పూట గడవదు అన్న విధంగా చెలామణి అవుతూ ఎందరో చెలి లతో సంసారమే ముసుగులో మోసాలు చేస్తూ ఇక ఒక అద్భుతమైన పట్టణానికి చేరుకుంటే ఇక్కడ ఓ అద్భుతమైన చెలి పైకి చెల్లి దొరికింది. పాపం ఆ చెలి ఎంత సేవ చేసినా ఈ పోరంబోకు కు ఒక కంచంలో భోజనం చేసి అలవాటు లేకపోయే.

మిగతా 2లో



## రాష్ట్రాన్ని పునర్‌నిర్మిస్తాం . . నిర్మాణరంగాన్ని నిలబెడతాం

-అందుకోనమే ఉచిత ఇసుక పాలసీ

-రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి

-గత ప్రభుత్వంలో నిర్మాణరంగం అడ్రస్ లేదు

-టీడీఆర్ బాండ్ల దోషుల్ని శిక్షిస్తాం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

-గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన సీఎం

2



## తప్పిదం ఎలా జరిగిందో విచారణ చేయిస్తాం

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల

తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశామని, వారి ఇళ్లకు వెళ్లి అందజేస్తామని తెలిపారు. తొక్కిసలాట ఘటనపై తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు అత్యవసర సమావేశం నిర్వహించారు. తిరుపతి ఘటనలో మృతుల కుటుంబాలకు పరిహారం, వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రక్రియపై సమీక్షించారు. దర్శన విధానాలపైన కూడా టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు: ఈ క్రమంలో భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ నాయుడు మాట్లాడారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని వెల్లడించారు. ఘటనపై ఇప్పటికే న్యాయవిచారణకు సీఎం ఆదేశించారని తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై న్యాయ విచారణ త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. తొక్కిసలాట వంటి ఘటనలు ముమ్మందు జరగకుండా చూస్తామని టీటీడీ ఛైర్మన్ అన్నారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని అవి మా దృష్టికి వచ్చిందని, ఘటనకు సంబం ధించి ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.తొక్కిసలాట ఘటనపై క్షమాపణ చెప్పడంలో తప్పులేదని కానీ క్షమాపణ చెప్పినంత మాత్రాన బతికిరారు కదా అని అన్నారు. ఎవరో ఏదో మాట్లాడినంత మాత్రాన స్పందిం చాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. తప్పిదం జరిగింది, అది ఎలా జరిగిం దో విచారణ చేయిస్తామన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.




## హనీమూన్ కాలం అయిపోయింది...

### కొత్త ఆలోచనలతో పనితీరును మెరుగుపర్చుకోవాలి మంత్రి సత్య కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాల నిర్వహణ తీరు, వైద్య సిబ్బంది కొరత, సిబ్బంది దృక్పధం, జవాబుదారీతనం విషయాలకు సంబంధించి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం నాడు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘమైన సమీక్ష చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. పలు కేటగిరీల్లో మంజూరైన పోస్టులు, సిబ్బంది లభ్యతను సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలున్నందున ఆమేరకు ప్రాధాన్యతల ఆధారంగా తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

మిగతా 2లో





2

## ప్రగతి పథం.. ప్రభుత్వ ప్రణాళికల అమలుపై అధ్యయనం

-పల్లె పండుగ వారోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

-ఆకట్టుకున్న స్టాళ్లు.. ఆసక్తిగా తిలకించిన ఉప ముఖ్యమంత్రి

-ప్రభుత్వ పథకాల సమాచారం సమాహారంతో స్టాళ్ల ఏర్పాటు

-హరిదాసు కీర్తనలు ఆలకిస్తూ.. పిట్టలదొర కబుర్లు వింటూ..

-మత్స్య సంపద వివరాలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్





2

## లైంగిక వేధింపులపై శిక్షలను పెంచేలా రెండు బిల్లులు

ప్రజాభూమి

## లైంగిక వేధింపులపై శిక్షలను పెంచేలా రెండు బిల్లులు

చెన్నై : చిన్నారులు, మహిళలపై లైంగిక వేధింపులపై శిక్షలను మరింత కఠినతరం చేసేలా తమిళనాడు ప్రభుత్వం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ శుక్రవారం అసెంబ్లీలో ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ నేరాలను కూడా ఇందులో చేర్చింది.(భారతీయ న్యాయ సంహిత 2023 కింద మహిళలు, పిల్లలపై వేధింపులకు శిక్షలను పెంచాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత,2023 ప్రకారం.. బెయిల్‌కు సంబంధించిన కొన్ని నిబంధనలను మరింత కఠినతరం చేసేలా సవరించాలని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనలను మరింత కఠినతరం చేయడంతో ఇటువంటి నేరాలను, చర్యలను కచ్చితంగా అడ్డుకోవచ్చని బిల్లు తెలిపింది. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాలతో మహిళలపై వేధింపులను ఎదుర్కోవడానికి తమిళనాడు మహిళలపై వేధింపుల నిషేధ చట్టం, 1998ని సవరించాలని పేర్కొంది.

# ప్రాణాలు పోసేవారిని డాక్టర్ అంటారు..

మొదటిపేజీ తరువాయి

అయితే ఆ చెలి ఈ పోరంబోకు ఎంచుకున్న రంగంలో తానొక గొప్ప దని బావించుకుని ఉన్నది చిన్న కుటిరమైన ఆ విషయాన్ని మరిచి ఈ పోరంబోకు ఎవరి మీద కన్ను పడితే వారి వివరాలు సేకరించి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారాన్ని అందిస్తూ అవసరమైనప్పుడు ఏ పాత్ర లో కావాలంటే ఆ పాత్రలో జీవిస్తూ కలహాల కుటుంబం లో కొట్టుమిట్టాడుతూ ఉన్న ఈ అమ్మాయి పై కన్నుపడేలా చేసింది.ఇంకేముంది కామా తురాణం నభయం నలజ్జ అన్న సూక్తి గి సరిగ్గా సరిపోయేలా వాడి రంగుల ప్రపంచంలో కి చిన్న గా వచ్చేలా చేసి నా అద్భుతమైన సామ్రాజ్యానికి నీవే మహారాణి వి అని మాయలోకి దింపాడు.ఇంకేముంది ఈ కలికాలం లో ఎన్నో బాగున్న కుటుంబాలలో కారు చిచ్చులు పెట్టె ఈ రోజుల్లో ముందుగానే రగులుతున్న కొంపలో ఇంకొంచెం నిప్పులు పోసి చివరికి ప్రేమ పెళ్లి వరకు తెచ్చాడు ఈ పోరంబోకు గాడు.ఇంకేముంది వీడి రంగుల ప్రపంచంలో ప్రకృతి ఇచ్చిన అమ్మలు అక్కలు కోకొల్లలుగా తయారు చేశాడు ఎందరో అమ్మలు దగ్గర అన్నదానం అని అరగంట లో ఆరు లక్షలు వస్తాయంటూ నమ్మించి నయవం చనతో నాయకుడి అవతరమెత్తి తే ఈ ఓప్రకృతి ఇచ్చిన ఓ అక్క అర్ ఎంపీ ఉంది.

ఇంకేముంది ఈ పోరంబోకు తమ్ముడు పాపాలకి పిండం కరిగిపోయే పనులు చేస్తుంటే పచ్చని సంసారాలు తీస్తుంటే ఆ చెలి అర్ధరాత్రి అయిన నిషా తగ్గకుండా ఏ చెలి లేనప్పుడు ఈ చెలే అన్ని అయ్యి అనేక పాపాలకు ఒడిగట్టితే చేయరాని చేష్టలు చేస్తుంటే చక్కగా సంసారాలు తీస్తూ సంతోషం పొందేవారు.వైద్యో నారాయణ హరి అన్నారు. అంటే వైద్యం అందించే దేవుడి తో సమానం అంటారు.కానీ ఇక్కడ పొరోంబోకు తమ్ముడి పాపాలకు ఏర్పడిన పిండాలను కరిగిస్తుంటే ఈ ప్రకృతి అక్క ఎంత పవిత్రమైన ఆలోచన కలదో ఆలోచన చెయాలి.

ఇలా ప్రకృతి అక్క ప్రేమ లో ఉన్న చెలి చెల్లి లా ఉంటున్న చెలి తాళి బొట్టుకూడా తాకట్టు పెట్టి ఇచ్చి ఆ బిడ్డ నా బిడ్డే అని ఆ కుటుంబం లో ఉన్న చైతన్యాన్ని కూడా దూరం చేస్తానని బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్న తరుణంలో గగనం లో ఉన్న దేవుడికి కూడా ఈ ప్రకృతి సంబందాలను చూసి పరవశించి పోయిఈ పోరంబోకు ఇక్కడే ఉంటే ఇంకెన్ని పాడు పనులు చేస్తాడో నని పరుగున వచ్చి పై లోకానికి ఎత్తికెళ్లి పోతే తాళి బొట్టు కూడా తాకట్టు పెట్టి తప్పుడు మాటలకు మోసపోయిన ఎంతో మంది పొరోంబోకు పోయాడని బాధ పడాలో లేక ఇన్ని పచ్చని సంసారాలలో చిచ్చుపెట్టి చితికి చేరుకున్నాడని ఈ పోరంభోకు పుట్టిన ఊరు నుండి ప్రేమ పేరుతో మోసపోయిన వారు,చెల్లి ముసుగులో ఉన్న చెలి ఇప్పటికి కాపురాల్లో చిచ్చులు పెడుతూ ఉన్న ఊరు వరకు ఉన్న వారంతా చింతన చేస్తుంటే ఈ ప్రకృతి అక్క ఇంకెన్ని పిండాలో తీయలో తెలియక పచ్చని జీవితాల్లో పుండు బెడుతుంటే పది లక్షలు ఐదు లక్షలతో అప్యాయత తో ఉండాల్సిన వారు అకారణంగా విడిపోయేలా చేస్తూ వికృతానందం పొందుతూ పోరంబోకు చేతిలో నమ్మి మోసపోయి బైటి పడి చక్కగా తిరిగి సొంత కుటుంభంతో హాయిగా జీవిస్తుంటే ఓర్వలేక పాత గాయాన్ని పదే పదే గుర్తు చేస్తూ ఇతరులతో గాయన్ని గెలుకుతూ జీవనం గడుపుతూ గొప్ప గొప్ప మాటలు చెబుతుంటే గోడలు కూడా గావు కేక వేస్తున్నాయి. కావున ఇలాంటి కథలు ఇంకెక్కడ జరిగిఉండవని భావిస్తూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్వేజన శుఖినో భవంతు..

ఇట్లు
ఓ గాయపడ్డ హృదయం

# ప్రగతి పథం.. ప్రభుత్వ ప్రణాళికల అమలుపై అధ్యయనం

ప్రజాభూమిప్రతినిధి, పిఠాపురం

ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధ్యయనం చేస్తూ.. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వివిధ వర్గాల ప్రజలకు అందుతున్న సేవలపై పరిశీలన చేస్తూ.. అధికారులను అడిగి సందేహాల నివృత్తి చేసుకుంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకర్గ కేంద్రంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకున్నారు. హరిదాసు కీర్తనలు ఆస్వాదించారు. పిట్టల దొరల కోతలు, జంగమదేవరల జోస్యాన్ని ఆసక్తిగా ఆలకించారు. సంక్రాంతి పండుగ వేళ హరిదాసుకు బియ్యం వేసి మన సంస్కృతి, సంప్రదాయాలపై తనకున్న మక్కువను చాటుకున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా వ్యవసాయశాఖ, పశుసంవర్థకశాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య, జౌళి, గ్రంథాలయ, ఉద్యానవన, మహిళాశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు. ఆకట్టుకున్న మిల్లెట్ స్టాళ్లువ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో పవన్ కళ్యాణ్ డ్రోన్ల పని తీరు, సమీకృత వ్యవసాయ వల్ల లాభాలు, మిల్లెట్ సాగు విధానం, నిత్యం ఆదాయం ఇచ్చే ఏటీఎం మోడల్ వ్యవసాయం పొలంబడి, సేంద్రీయ ఎరువుల తయారీ, వినియోగం తదితర అంశాలపై అధ్యయనం చేశారు. సహజ సిద్ధంగా పండించిన చిరుధాన్యాలు ఈ స్టాల్ లో ఆకర్షణగా నిలిచాయి.పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణపశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో రాయితీతో పాడి రైతులకు అందిస్తున్న మేత కటింగ్ యంత్రం వివరాలు పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ఈ స్టాల్లో పందెం పుంజు, మేకలతోపాటు పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుగ్రాసం, వివిధ రకాల దాణాలను ఈ స్టాలో ప్రదర్శించారు. పట్టు పరిశ్రమ శాఖ స్టాల్లో సెరీ కల్చర్, పట్టు గూళ్ల పెంపకం తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రివ ర్యులు అధ్యయనం చేశారు.ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలపై పవన్ కళ్యాణ్ ఆరామత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో సముద్రంలో లభించే వివిధ రకాల మత్స్య సంపదను ప్రదర్శిం చారు. పండుగొప్ప, టూనా, వంజరం లాంటి చేపలను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తిలకించారు. మండ పీతలు, రొయ్యలలోని వివిధ రకాల వివరాలను ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. అటవీ శాఖ స్టాల్లో ఆలివ్ రిడ్లీ తాబేలుతో పాటు వివిధ రకాల పక్షుల నమూనాలను తిలకించారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలకు కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోరంగి అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకుం టున్న చర్యలపైనా ఆరా తీశారు. ఉద్యాన శాఖ స్టాల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయలతో పాటు సూక్ష్మ సేద్యం, బిందు, తుంపర సేద్యం, ఆయిల్ పామ్ విస్తరణ వివరాలు తెలుసుకు న్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద తుంపర సేద్యం పరికరాల మంజూరు పత్రాలను పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు రైతులకు అందజేశారు. సత్తి నరేష్, కిమిలి షర్మిళ, బత్తుల నారాయణమ్మలకు వీటిని అందించారు.పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా గర్భిణులకు సీమంతం వేడుకగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపులు తయారు చేసిన తినుబండారాల స్టాళ్లు, రాష్ట్రానికే తలామానికంగా నిలిచే కొయ్య బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు గర్భిణులకు సీమంతం వేడుక నిర్వహించారు. కె. వరలక్ష్మి, ఎ. రమ్యలకు ఆశీస్సులు అందించారు. స్థానిక రథాలపేట అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవం నిర్వహించారు. తల్లిపిల్లలకు ఆ శాఖ అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఉప్పాడ, జాందానీ చీరల ధరల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు.దారిపొడవునా ఘన స్వాగతంఅంతకు ముందు పిఠాపురం పర్యటన నిమిత్తం రాజమండ్రి విమానాశ్రయం నుంచి ఏడీబీ రోడ్డు మీదుగా పవన్ కళ్యాణ్ పర్యటించారు. రాజానగరం, పెద్దాపురం, సామర్లకోట, రంగంపేట దారి పొడవునా గ్రామగ్రామాన ప్రజలు ఉపముఖ్యమంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. రహదారికి ఇరువైపులా హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. వెల్కమ్ డిప్యూటీ సీఎం సర్ అంటూ యువత, చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. గ్రామ గ్రామాన తన కోసం వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురం నుంచి సభా వేదిక వరకు రహదారులు జనంతో కిక్కిరిశాయి. జయజయధ్వానాలతో దద్దరిల్లాయి.

# హనీమూన్ కాలం అయిపోయింది...

మొదటిపేజీ తరువాయి

గత ఏడు నెలలుగా వివిధ స్థాయిల్లో వైద్య సిబ్బంది పనితీరును వివరించి 'కథ నడిస్తే చాలు' అన్న వైఖరిని విడనాడి కొత్త ఆలోచనలతో వివిధ పథకాల కింద ప్రజలకందించే వైద్య సేవల నాణ్యతను పెంచి జవాబుదారీతనంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచరించారు. ప్రతి నూతన ప్రభుత్వానికీ లభించే ఆరేడు నెలల హనీమూన్ కాలం ముగిసిందని, ఇకనుండి వైద్య సిబ్బంది పనితీరు, ఫలితాలకు సంబంధించి క్రమానుగతంగా సమీక్షించి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం, సంబంధిత మంత్రులు మరియు సిబ్బంది ప్రజలకు జవాబు చెప్పుకోవాలని, ఈ సమిష్టి బాధ్యతను వైద్య సిబ్బంది గుర్తించాలని సూచించారు. వివిధ పథకాల అమలు, ఫలితాల్ని సమీక్షించడానికి వీలుగా నెలవారీ నివేదికల్ని సమర్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆయా పథకాల అమలుకు సంబంధించి నిరంతరం ప్రజలకు సమాచారాన్ని అందించే బాధ్యత సంబంధిత శాఖాధిపతులదని మంత్రి స్పష్టం చేశారు. సిబ్బంది లభ్యత గురించి మాట్లాడుతూ...వైద్య, ఆరోగ్య శాఖ కింద ప్రధాన విభాగాల్లో మొత్తం 1,01,125 పోస్టులు మంజూరై ఉండగా, ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో 26,263 ఖాళీలున్నాయని మంత్రి వెల్లడించారు.

ఈమేరకు మొత్తం మంజూరైన సిబ్బందిలో 25.97 శాతం కొరత ఉందన్నారు. ఈ వివరాలు...."జీరో వేకెన్సీ" కింద ఆరోగ్య శాఖలో ఎటువంటి ఖాళీలు లేకుండా సిబ్బందిని నియమించామని గత ప్రభుత్వాధినేతలు చేసుకుంటున్న ప్రచారంలో డొల్లతనాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యక ుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. డాక్టర్ల కొరత 21.41 శాతం ఉందని, ఇతర పేరా మెడికల్ మరియు సహాయక సిబ్బంది కొరత 26.78 శాతముందని మంత్రి వివరించారు. ప్రభుత్వ బోధానాసుపత్రుల్లో సిబ్బంది కొరత 37.04 శాతం ఉండగా, ప్రాథమిక వైద్య సేవలందించే ఆసుపత్రుల్లో ఇది 28.96 శాతం ఉందని, ప్రాంతీయ మరియు జిల్లా ఆసుపత్రుల్లో 14.51 శాతం కొరత ఉందని, ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత అత్యధికంగా 63.40 శాతముందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్యాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. .టి.కృష్ణబాబు ఖాళీగా చూపబడిన మొత్తం పోస్టుల్లో కొన్నింటిని రద్దుచేసి సమకాలీన అవసరాల కోసం కొత్త పోస్టుల్ని కల్పించడం జరిగిందని, మరికొన్ని పోస్టుల్ని పదోన్నతుల ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంటుందని వివరించారు. సిబ్బంది కొరతను సమగ్రంగా సమీక్షించి ప్రాధాన్యతల ఆధారంగా ఏడెనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళిక రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తరచుగా త్రాగునీరు, కీటక జనిత వ్యాధులు ప్రబలడం, ప్రస్తుత జీవన అలవాట్ల ఆధారంగా భారీ స్థాయిలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసంక్రమిక( నాన్ కమ్యునక బుల్) వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో శుభ్రత, సరైన జీవన విధానం మరియు ఆహారం విషయాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడానికి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని తక్షణమే రూపొందించాలని మంత్రి సత్యక ుమార్ యాదవ్ ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ అసంక్రమిక వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ఉండేం దుకు సమాజంలోని ప్రతిష్ఠాత్మకమైన వ్యక్తులు, సంస్థల సేవల్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ వర్చువల్ గా పాల్గొనగా... సెకండరీ హెల్త్ డైరెక్టర్ మరియు ఎపిఎంఎస్ ఐడిసి ఎం.డి డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## కిష్టిపురంలో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు



ప్రజాభూమి పలాస: పలాస మండలం కిష్టపురం గ్రామ సమీప జాతీయ రహదారి సర్వీస్ రోడ్ శుక్రవారం సాయంత్రం ఒకరు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయింది ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు చిన్నపాటి స్వల్ప గాయాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు ఎస్ఎం తెలుసుకున్న 1033 నేషనల్ హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు ప్రమాదానికి గురైన వాహనాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు ఈ ప్రమాదం గల కారణం అతివేగమే నని తెలుస్తుంది అలాగే కొబ్బరి ఊరు జంక్షన్ వద్ద మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది ఎక్సెల్ వాహనంపై రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని లారీ ఢీకొంది ఈ ప్రమాదంలో ఎక్సెల్ వాహనంపై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి ఈ విషయం తెలుసుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలాల కు చేరుకున్నారు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.






## రాష్ట్రాన్ని పునర్‌నిర్మిస్తాం .. నిర్మాణరంగాన్ని నిలబెడతాం

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు :

'బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో ఏర్పాటు చేసిన నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. అనంతరం బిల్డర్లను ఉద్దేశించి మాట్లాడారు.

**ఎటు చూసినా విధ్వంసం...అంధకారమే కనబడింది**

7 నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం. ప్రజలు మమ్మల్ని నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్, 53 శాతం ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం.

గత ఐదేళ్లు ఎటు చూసినా అంధకారం...విధ్వసమే కనబడింది. ఇప్పటికీ సమస్యలు ఉన్నాయి. మొన్ననే రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ప్రధాని మోదీ రూ.2.8 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, పెట్టుబడులకు శంకుస్థానలు, ప్రారంభోత్సవాలు చేశారు. బ్రాండ్ ఏపీ ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి.

**వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి**

రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభుత్వం ఇచ్చింది. నరెడ్కో సంస్థ అంచలంచెలుగా ఎదిగింది. రియలెస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జిస్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్లు నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురి చేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు. అందుకే అధికారంలోకి వచ్చాక రద్దు చేసి, యాంటీ ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం.

**టీడీఆర్ బాండ్ల దోషుల్ని వదిలిపెట్టం**

టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం... అమాయకుల్ని కాపాడతాం. 7 నెలల్లో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి పనులు ప్రారంభిస్తున్నాం. తద్వారా 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తాం. ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశాం. అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం.

**అవకాశాలన్నీ అందుకోవడంలో 'గుంటూరు' ముందు'**

ఐటీని అందిపుచ్చుకుని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరు వాసులు ఎక్కువ. అందరికంటే ముందుండే అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ఇతర దేశాల్లో మాదిరి రాష్ట్రంలోనూ స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టిస్తాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను గతంలో గుంటూరులో ఏర్పాటు చేశాం. అది బ్రహ్మాండంగా పని చేస్తోంది. ఇక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

అభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వం చేస్తుంది... వాటిని మీరు ముందుకు తీసుకెళ్లాలి. నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదు. వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశాం. రాబోయే రెండు నెల్లలో డ్యాష్ బోర్డు తెస్తాం. మీరు తెచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తాం. నిర్ణీత సమయానికే అనుమతులు ఇస్తాం... ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం. మీరు కూడా ఎక్కడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా ఉండాలి. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నాం.. ఇంకా మీరే నడవాలి... పరుగెత్తాలి. గతాన్ని మర్చిపోండి. నిర్మాణ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చు.

**దేశంలో అమరావతి లాంటి కొత్తనగరం రాదు**

దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదు. కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తాం. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తాం. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి జరిగి మన నగరాలు కూడా అగ్రస్థానంలో ఉండాలి.

అనధికారిక నిర్మాణాలు చేపట్టవద్దు. ఇసుకను ఉచితంగా ఇస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అనుమతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను.' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

3

శనివారం , జనవరి 11, 2025

Saturday, January 11, 2025

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా సత్యసాయి, అనంతపురం వైఎస్సార్

# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం

## పెద్ద ఎత్తున బారులు తీరిన ప్రజలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:





వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని పలు వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి ఆలయాల వద్ద భక్తులు వైకుంఠ ద్వారం గుండా స్వామి దర్శనం కోసం బారులు తీరారు. స్థానిక పాతమార్కెట్ లోని శ్రీ మహాలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. చెన్నకేశస్వామి, మహాలక్ష్మీదేవి మూలవిరాట్లను నూతన పట్టువస్త్రాలతో, వెండికవచాలతో, గజమాలలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. బొల్లవరంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్నవేంకటేశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి సుందరంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ఉంచి ప్రాకారోత్సవాన్ని గోవింద నామస్మరణల మధ్య నిర్వహించారు. రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వరునికి, స్వామి చెల్లెలు లలితాదేవికి ప్రత్యేక పూజలు అలంకరణ చేశారు. హౌసింగ్ బోర్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కర్యక్రమాలు, అలంకరణ చేసి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో 1000 మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. అలాగే పట్టణంలోని పలు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి కాయా కర్పూరాలను నైవేద్యంగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం వాసవిమాత వైకుంఠ ఏకాదశి పర్వదిర సందర్భంగా వజ్రపు చీరె, కిరీటధారణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శ్రీకృష్ణాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేశారు.

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన

## - విజన్ కలిగిన సిఎం చంద్రబాబు టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె



ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతంలో జాతీయ ఉపాధి హామి పథకం కింద రూ.7.50 లక్షల వ్యయంతో నిర్మితమైన సిసి రోడ్డును వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒక విజన్ కలిగిన గొప్ప సిఎం, చంద్రబాబు నాయుడని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని, దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జయరామి రెడ్డి, ఎల్బిఆర్, తెలంగాణ వలి, పివి రమణ, శేషారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, షరీఫ్, వేమకుమార్, జబిబుల్లా, డక్కారమేష్, మహమ్మద్, భాస్కర్, మడక శ్రీను, మల్లికార్జున, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జామునే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి అనుగ్రహం పొందారు. మహావిష్ణువు ను దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున వైష్ణవ ఆలయాలకు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి, ఎద్దుల కొండ శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణ నేతృత్వంలో పండ్లతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# కొండూరులో గోకులం షెడ్ ప్రారంభం.

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కొండూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గోకులం షెడ్ ను టిడిపి మండల కన్వీనర్ జయప్ప శుక్రవారం ప్రారంభించారు. 2.30 లక్షల వ్యయంతో గోకులం షెడ్లతోపాటు గొర్రెల షెడ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మండలానికి గోకులం షెడ్లు 50 మంజూరయ్యాయి. అందులో భాగంగా కొండూరు గ్రామంలో పూర్తయిన గోకులం షెడ్డును జయప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో ముందు నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు పనులను కూడా పూర్తి చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే మండలానికి 50 గోకులం షెడ్ల తో పాటు గొర్రెల షెడ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ గోకులం షెడ్లు పాడి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, మాజీ సర్పంచ్ శివప్ప లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా భూమి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ.

ప్రజాభూమి, లేపాక్షి:




మండల కేంద్రమైన లేపాక్షిలో సంచలనాత్మక దినపత్రిక ప్రజా భూమి నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంచలనాత్మకమైన వార్తలను ప్రచురిస్తూ ఇంతింతై వటుడింతై అన్నచందంగా దినదినాభివృద్ధి పొందుతూ ప్రజల మన్ననలను అందుకున్న ప్రజా భూమి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ,ప్రజా భూమి దినపత్రికలో మరిన్ని సంచలనాత్మక వార్తలను ప్రచురించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రజా భూమి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీడబ్ల్యూజేయు అధ్యక్షులు కట్టా శశాంక్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్య ప్రకాష్, శివప్ప, అంగడి అంజి లతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో..నలుగురు ముద్దాయిల అరెస్టు..

ప్రజాభూమి,హిందూపురం:



ఓ వ్యక్తిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు హిందూపురం ఇంచార్జ్ డిఎస్పి వెంకటేశ్వర్లు ,రూరల్ సిఐ ఆంజనేయులు తో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు.

హిందూపురం టౌన్, ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, వయస్సు 32 సం. లు తండ్రి చంద్రశేఖర్ రెడ్డి అను వ్యక్తి గతములో సుమారు 4 సం. ల పాటు ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చీరలను పాలిష్ చేసి సరపరా చేయు బాలకృష్ణ అను వ్యక్తి దగ్గర డ్రైవర్ గా పని చేసి, సుమారు 4 నెలల క్రితము వారి మధ్య డబ్బుల విషయంలో మనస్పర్ధలు ఏర్పడి నారాయణరెడ్డి అతని వద్ద పని మానివేసి సొంతంగా ఆటో పెట్టుకొని తానే కస్టమర్ ల దగ్గరి నుండి చీరలను తీసుకొని వాటిని యెలహంక నందు పాలిష్ చేయించి ముద్దిరెడ్డిపల్లి, ధర్మవరం లకు సరపరా చేస్తూ ఉండేవాడు. అంతటా నారాయణరెడ్డి సొంతంగా ఆటో పెట్టుకోవడం వలన బాలకృష్ణ కు బాగా నష్టం రావడమే కాకుండా ఈ మధ్య కాలములో సరి అయిన బిల్లులు లేకుండా చీరలను సరపరా చేస్తున్న బాలకృష్ణ యొక్క వాహనాలను జీఎస్టీ అధికారులు పట్టుకొని ఫైన్ వేయడం వలన బాలకృష్ణ బాగా నష్ట పోయినాడు. అప్పటి నుండి బాలకృష్ణ సదరు నారాయణరెడ్డి పై కక్ష పెంచుకొని ఎలాగైనా అతనిని అంతం చేయాలని తనకు మరియు నారాయణరెడ్డి ఇద్దరికీ పరిచయం ఉన్న మరియు బాలకృష్ణ వద్ద పని చేసే హిందూపురము టౌన్, శాంతి నగర్ కు చెందిన ఫక్రుద్దీన్ అలియాస్ చోటు అను వ్యక్తి ద్వారా అతని స్నేహితులు కర్ణాటక రాష్ట్రం, గౌరిబిదనూర్ టౌన్ కు చెందిన ముబారక్, ఫరూక్అలియాస్ చిరి లను కలిసి నారాయణరెడ్డిని చంపడానికి 5 లక్షల రూపాయలు కాంట్రాక్టు మాట్లాడినాడు. ఈ మేరకు సదరు వారు రెండు సార్లు గౌరిబిదనూర్ వద్ద, నారాయణరెడ్డి ఇంటి సమీపంలో అతనిని చంపడానికి ప్రయత్నం చేయగా నారాయణరెడ్డి వారికి కనపడలేదు. అంతటా ఈ నెల ఏడవ వ తేది హిందూపురము టౌన్ నందు ఇజ్తెమా జరుగుతున్న సందర్భంగా సదరు నారాయణరెడ్డి వద్ద డ్రైవర్ గా పని చేసే తౌసిఫ్ పనికి రానందున నారాయణరెడ్డి ఒక్కడే సొంతంగా డ్రైవింగ్ చేసుకుంటూ చీరల తీసుకొని ధర్మవరం అక్కడి నుండి బెంగళూరు కు పోయిన విషయం తెలుసుకున్న ఫక్రుద్దీన్ అలియాస్ చోటు తన స్నేహితులకు ఫోన్ చేసి హిందూపురము పిలిపించుకొని నారాయణరెడ్డి కి ఫోన్ చేసి తన స్నేహితులు వచ్చినారు అందరం కలిసి మందు తాగుదాము కర్ణాటక నుండి మందు తీసుకొని రా, దారిలో కలుద్దాము అని చెప్పి ఈ నెల ఎనిమిదో వ తేది అర్ధరాత్రి 1.00 గంటలకు చీరలను తీసుకొని బెంగళూరు నుండి ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న నారాయణరెడ్డిని పూలకుంట లోటస్ స్కూల్ సమీపంలో గల లక్ష్మి నరసింహా స్వామి గుడి వద్ద సదరు ఫక్రుద్దీన్ అలియాస్ చోటు, తన స్నేహితులు ముబారక్, ఫరూక్ అలియాస్ చిరి, టిప్టూర్ కు చెందిన సైఫుల్లా, ఉమర్ లు కలిసి అందరూ కలిసి పూలకుంట చెరువు కట్టపై నారాయణరెడ్డి తెచ్చిన మందు తాగి, తరువాత వారి ప్లాన్ లో బాగంగా అయిదుగురు నారాయణరెడ్డి ని గట్టిగా పట్టుకొని గొంతుపై బలంగా కత్తితో పొడిచి నారాయణరెడ్డికి రక్తం ఎక్కువగా కారి అక్కడే పడిపోవడం వలన వారు నారాయణరెడ్డి చనిపోయినాడు అని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయినారు.

కానీ నారాయణరెడ్డి తెల్లవారుఝామున కొత్తిమీర తీసుకొని హిందూపురము మార్కెట్ కు పోతున్న ఆటో వారి సహాయంతో హిందూపురము ప్రభుత్వ ఆసుపత్రి నందు అడ్మిట్ అయినాడు. ఆ తరువాత హిందూపురము ప్రభుత్వ ఆసుపత్రి వారు మెరుగైన చికిత్స కోసము బెంగళూరు బాప్టిస్ట్ ఆసుపత్రికి రెఫర్ చేయగా ప్రస్తుతం నారాయణరెడ్డి బాప్టిస్ట్ ఆసుపత్రి ఐ సియు నందు చికిత్స తీసుకుంటూ ఉన్నాడు.

అరెస్టు వివరాలు..శుక్రవారం మధ్యాహ్నం హిందూపురము టౌన్ రావడానికి తూమకుంట చెక్ పోస్ట్ వద్ద వేచి ఉన్న సదరు నలుగురు ముద్దాయిలను హిందూపురము రూరల్ ఇన్స్పెక్టర్.ఆంజనేయులు వారి సిబ్బందితో పాటు అరెస్ట్ చేయడమైనది. మిగిలిన ఇద్దరు ముద్దాయిలు టిప్టూర్ కు చెందిన సైఫుల్లా, ఉమర్ ల సమాచారం తెలియరావాల్సి ఉన్నది. అంతటా ముద్దాయిల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన హొండా స్కూటీ ని, బాలకృష్ణ అడ్వాన్స్ గా ఇచ్చిన డబ్బుల్లో వారు వాడుకోగా మిగిలిన డబ్బులను మరియు నేరానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేయడమైనది.హత్య కేసును 24 గంటల లోగా చేదించిన హిందూపురం ఇంచార్జ్ డీఎస్పీ వై వెంకటేశ్వర్లు హిందూపురం రూరల్ యూపీ ఎస్ సిఐ ఆంజనేయులు గారు, హిందూపురము రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్ లేపాక్షి ఎస్ ఐ నరేంద్ర మరియు సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఈ సందర్భంగా అభినందించారు.

# మాపై చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదు - టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పైన, తనపైన చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తమపై చేసిన వ్యాఖ్యలు అవాస్తవమన్నారు. రాచమల్లు అవినీతి అక్రమాలు చూసే ప్రజలు ఇంటికి సాగనంపారని తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల రెడ్డి వైసీపీ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని అధికారులందరికీ ఫిర్యాదు చేశారన్నారు. తాళ్లవాపురం భూమి విషయంలో తమ ప్రమేయం ఏమీ లేదన్నారు. అనవసరంగా తమ పైన రాచమల్లు బురద చల్లుతున్నారన్నారు. వాస్తవానికి ఆ భూమి ఆర్ఎస్ఆర్లో చెరువు కింద ఉందన్న అధికారులు చెబుతున్నారన్నారని, వాస్తవాన్ని రెవెన్యూ అధికారులు తెలుస్తారని వివరించారు. వైసిపి హయాంలో ప్రభుత్వ భూములను ప్లాటుగా విభజించి అమ్ముకున్న ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. రాచమల్లు కిరణ్ కు సంబంధించిన భూమి అక్కడ ఉందన్న భూమి ఉందన్న విషయం రాజమల్లు తెలియదా అని ప్రశ్నించారు. తమ మీద ఏ ప్రాథమిక ఆధారం ఉన్నా రుజువు చేయాలన్నారు. అనవసరంగా ఆరోపణ చేయడం తగదన్నారు. లింగాపురం గ్రామంలో ఎస్సీల భూమినితక్కువ ధరకు కొనుగోలు చేసిన మాజీ ఎమ్మెల్యే అన్న కిరణ్ అమ్ముకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. ఆ భూమి అక్రమమా సక్రమమా అనేది అధికారులు తెలుస్తారన్నారు. తమ నిజాయితీ తమకు రక్షణగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మచ్చలేని వ్యక్తిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. ఎమ్మెల్యే వరద మచ్చలేని వ్యక్తిగా పేరు పొందాడన్నారు. మట్కా గుట్కా క్రికెట్ అసాంఘిక కొత్త కార్యకలాపాలపై వ్యవస్థీకరణ చేసింది రాచమల్లు అన్నారు. స్వయంగా అతని ఇంట్లో జూదం జరిపించలేదా అని ప్రశ్నించారు. ఇసుక బ్రాందీ సారా విషయంలో డబ్బులు వసూలు చేసింది రాచమల్లే అని ఆరోపించారు. సంపాదన అందరూ చేస్తారని కానీ రాచమల్లు లాహా అనైతికంగా సంపాదన చేయలేదన్నారు. గతంలో నాలుగు రోజుల్లో ఏ ఎస్ పి ని బదిలీ చేయించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. ధర్మాన్ని నమ్ముతున్నాం కాబట్టి ప్రజల మమ్మల్ని గెలిపించారన్నారు. మాజీ ఎమ్మెల్యే, అతని బావమరిది బంగారు రెడ్డి అవినీతి సామ్రాట్లని ప్రజలు తెలుసుకున్నారన్నారు. ఒకరు నియోజకవర్గాన్ని ఒకరు మున్సిపాలిటీని దోచేశారని ఆరోపించారు. అవినీతి సొమ్ముతోనే భవనాన్ని నిర్మించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, తలారి పుల్లయ్య, పగిడాల దస్తగిరి, చీమల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## స్వామివారిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణస్వామి పల్లి కృష్ణరాజ్యశర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు ఉదయం 3 గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి తరలివచ్చారు. పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయం కావడంతో తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి ,ఈవో వెంకటరమణలు ఆలయ మర్యాదలతో జడ్జి చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వానం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే మాజీ ఎంపీ ,జడ్పీ చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి తన కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారిని సేవించుకున్నారు. పులివెందుల



మున్సిపల్ కమిషనర్ రాముడు, పట్టణ సీఐ నరసింహులు, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, వీరభద్రారెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీ లక్ష్మీ దేవస్థానం ఆలయ అధ్యక్షులు తూగుట్ల రామచంద్రారెడ్డి ,ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ,శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు ఒనిడా సుబ్బారెడ్డి,ఉన్నతి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రామనాథ యాదవ్, రమణ ,వైసిపి నేత హాల్ గంగాధర్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామమోహన్, కళ్యాణోత్సవ ఉభయ దారులు గుప్తా మెడికల్ స్టోర్ అధినేత మేడందినేష్ కుమార్ , మేడం వంశీ యులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, చల్లా వంశీయులు చంద్రశేఖర్, నారాయణస్వామి, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నేత అంగడి నాగేంద్ర, ఎర్రిపల్లె నారాయణ తదితరులు దర్శించుకున్నారు. ఎర్రిపల్లి నారాయణ కుటుంబం స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

# సామాన్యుల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి లెక్క లేదు - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



సామాన్యుల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి లెక్క లేదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో భక్తులు టోకెన్లు పొందే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో 6 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు 45 మంది గాయాలతో అస్వస్థతకు గురి కావడం బాధాకరమన్నారు. తొక్కిసలాటకు కూటమి ప్రభుత్వ తప్పిదమేనని, వీటిని తాను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నానని వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజల ప్రాణాలకు విలువలేదని విమర్శించారు. సంఘటనకు టిటిడి పాలక మండలితో పాటు ప్రధాన అధికారులదే బాధ్యత అన్నారు. సంఘటన జరిగిన వెంటనే ఎక్స్గ్రేషియా పేరుతో ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షలు గాయపడిన వారికి రెండు లక్షలు ప్రకటించి చేతులు దులుపుకోవడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. గతంలో గోదావరి పుష్కరాలు కందుకూరు సంఘటనలను ఆయన గుర్తు చేశారు ఇలాంటి సంఘటనలను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య భక్తులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. లక్షల మంది టోకెన్ల కోసం క్యూ లైన్లో నిలబడితే భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం ప్రతి లైను ఇద్దరు పోలీసులను ఏర్పాటు చేయడం పై ఆయన మండిపడ్డారు. సినిమా వేడుకలకు వెయ్యి మంది పోలీసులతో భద్రత కల్పించిన ప్రభుత్వం సామాన్య భక్తుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహించిందని ఆయన ప్రశ్నించారు. బప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటనకు ప్రాణాలు కోల్పోయిన వారికి కోటి రూపాయలు గాయాల పాలైన 45 మందికి 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబాలకు టీటీడీలో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని సుమోటోగా కోర్టులు స్వీకరించి కేసులు నమోదు చేసి వేగవంతంగా విచారణ జరిపి సంబంధిత వారిపై శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ జ్యేష్టాది శారద, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, వైసీపీ నాయకులు గరిశపాటి లక్ష్మీదేవి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి

## విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉంది. డి ఇ ఓ వెంకట లక్ష్మమ్మ

ప్రజాభూమి, ఏలూరు



ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పి యం శ్రీ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు స్కౌట్స్ మరియు గైడ్స్ ఉపాధ్యాయులుగా హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల వేగవరంలో జరుగుతున్న శిక్షణ పూర్తిచేసిన సందర్భంగా ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశభక్తి పెంచాలన్న, మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంది అందుకే గురువులకు సమాజంలో మంచి గౌరవం ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో అన్ని మతాల ప్రార్ధన,స్కౌట్ జెండా వందనం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.జిల్లా స్కౌట్ కార్యదర్శి భాస్కర్ కుమార్,డి.ప్రసాద్ , ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు , రేలంగి ధనలక్ష్మి , కె పద్మ ,సౌజన్య, శ్రీదేవి, చాంద్ బీబీ అనువారు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రెండు జిల్లాల నుండి మండలంనకు ఒక పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పున శిక్షణలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పాలన అట్టర్ ప్లాప్

## పోలవరం కాంగ్రెస్ కన్వీనర్- విజయ్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



కూటమి ప్రభుత్వం పాలన అట్టర్ ప్లాప్ సంక్షేమ పథకాలు శూన్యం అని పోలవరం కాంగ్రెస్ కన్వీనర్ విజయ్ భాస్కర్ అన్నారు. జీలుగుమిల్లి మండలంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సభ్యుల సమావేశంలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇటీవల జరిగిన తిరుపతి ఘటనలో ఏ ఒక్కరితో తప్పిదం కాదని ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన దుయపెట్టారు. ఆరుగురు చనిపోవడమే కాకుండా 50 మంది పైబడి వివిధ ఆసుపత్రిలో క్షతగాత్రులు ఉన్నారంటే ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. మృతిచెందిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా, క్షతగాత్రులకు పాతిక లక్ష రూపాయలు ప్రభుత్వ నేరుగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు పాలను చేపట్టారు అంటే బలిదానాలు జరగవలసినది అని ఆయన ఎద్దేవా చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలన ప్రక్షాళన చేయాలనిఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ మాట దేవుడు ఎరుగు, సూపర్ దెత్తల మరణానికి కారణం అవుతున్నారని ఆయన అన్నారు. పాలకమండలి చైర్మన్ మాట్లాడే విధానం చూస్తే ప్రభుత్వం యొక్క డొల్ల తనం బయటపడుతుందని అన్నారు. ఏది ఏమైనా క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ ఏడుకొండల వాడిని వేడుకున్నాడు చెప్పారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా సత్యనారాయణ వ్రతాలు

ప్రజా భూమి, కామవరపుకోట



ముక్కోటి పర్వదినాలను పురస్కరించుకొని రాములవారికి పూజలు వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు దుర్గ బాబు చెప్పారు. ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా చింతలపూడి రోడ్ లో గల పెంటమ్మ రామాలయం వద్ద సామూహికంగా సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సత్యనారాయణ స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు అప్పలాచార్యులు సుదర్శనం దుర్గ బాబు వారిచే కార్యక్రమాలు నిర్వహించారు. రామాలయం నిర్మాణ నిర్వహకులు ప్రసాద్ దంపతులు వచ్చిన భక్తులకి రేపు ఉదయం 11 గంటల నుంచి అఖండన సమారాధన ఏర్పాటు చేశారు. ఈరోజు సాయంత్రం భజన కార్యక్రమం లు నిర్వహించారు.

# పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు






ప్రజా భూమి,దెందులూరు

మండలంలో కొమరేపల్లి పాఠశాల గంగన్నగూడెం సాయి హై స్కూల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. కొమురేపల్లిలో ఉపాధ్యాయులు తోట ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు విచ్చేశారు. భోగిమంటలు వేసి చలిగారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి దీవెనలు ఇచ్చారు. విద్యార్థులు పాఠశాలలో ముగ్గులు వేశారు. గంగన్నగూడెం సాయి హై స్కూల్ లో డైరెక్టర్ బోయపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవపీతంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ముగ్గులు వేశారు. పతంగులు ఎగురవేసి సంక్రాంతి స్కిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోడి పందాలు జూదాలు నిర్వహణ చట్టరీత్యా నేరం

## అటువంటి వారిపై చర్యలు తీసుకొన బడతాయి

ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలో కోడిపందాలు గానీ జుధాలు ఆడిన నిర్వహించిన అటువంటి వారిపైచట్టరీత్యా చర్యలు తీసుకొని పడతాయని రెవెన్యూ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు కోడిపందాలు నిర్వహణకు ఏర్పాటు చేసిన బిరులను ధ్వంసం చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ టి సాయిబాబా మాట్లాడుతూ యువత కోడిపందాలకు జుధాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని అన్నారు ఎస్సై జయబాబు మాట్లాడుతూ కోడిపందాలు పేకాట గుండాట ఇతర జూదలు నిర్వహించిన ఆడిన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని ఇలాంటి కార్యక్రమాలు చట్టరీత్యా నేరమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొత్తపేటలోని శ్రీ నందగోకుల రాధాకృష్ణ స్వామి ఆలయంలోవైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కూచిపూడి రామకృష్ణ, నాగమణి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు అనిత వి రామకృష్ణశర్మ, సందీప్ శర్మ ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగానిర్వహించారు.ఆలయంలో మహిళలు భగవద్గీత పారాయణం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఇదే క్రమంలో స్థానిక శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో కూడా ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. సెంటర్లోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలోవైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కన్నుల పండువగ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం

ప్రజాభూమి, విఆర్.పురం.





మండలంలోని ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన, శబరీ గోదావరి జీవనధుల సంగమ తీరంలో, శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వెలసితున్న శ్రీసుందరా సీతారామ చంద్ర స్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కన్నుల పండువుగా జరిగింది. ఈ ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తులు వేకువ జామున గోదావరి, శబరి జీవనదుల సంగమ తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి, సీతారామ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కోసం వందలాది మంది భక్తులు వేచి ఉండగా, ఆలయ ప్రధాన అర్చకులు, పురుషోత్తమా చార్యులు, సహచర పురోహితుల మంత్రోచరణలతో, మంగళ వాయిద్యాలతో, భక్తుల రామనామ స్మరణలతో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువుగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరిగింది. వైకుంఠనాథుడైన శ్రీ మహావిష్ణువును వైకుంఠ ఏకాదశి పర్వదినాన దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలు తరలివస్తారు. ఆ రోజున స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. ముర అనే రాక్షసుడి బాధలు భరించలేక దేవతలు విష్ణువును ప్రార్థిస్తారు. దీంతో స్వామివారు అతడితో పోరుకు సిద్ధమయ్యాడు. దీన్ని తెలుసుకున్న ముర సముద్రంలోకి వెళ్లిపోతాడు. విష్ణుమూర్తి ఒక గుహలోకి వెళ్లి నిద్రిస్తున్న సమయంలో ముర ఆ గుహలోకి వస్తాడు. ఆ సమయంలో స్వామి దేహం నుంచి ఒక శక్తి వచ్చి మురను చంపివేసింది. శక్తి చర్యకు సంతుష్టుడైన స్వామి ఆమెకు ఏకాదశి అని పేరు పెడతారు. ఆమెను ఏదైనా వరం కోరుకోమనగా మురను చంపిన రోజున ఉపవాసం ఉన్నవారి పాపాలను పోగొట్టాలని ఏకాదశి ప్రార్థించింది. స్వామి తథాస్తు అనడంతో పాటు వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని వరమిచ్చాడు. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరిగిందని, ఇలాంటి పురాణ ఇతిహాస కథలు చాలానే వాడుకలో ఉన్నాయి. మొత్తం మీద ఈ ఏడాది స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కు మండల ప్రజలే కాకుండా చుట్టూ ప్రక్కల మండలాల ప్రజలు వందలాది మంది వచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ డైరెక్టర్ వి గాంధీబాబు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఎస్ఐ సంతోష్ కుమార్, స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావు, బిరపు ప్రకాశరావు, బొర్రా నరసింహారావు, గుండేపూడి లక్ష్మణ్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు సభ్యులు పెందుర్తి సుదర్శన్ రావు, నాళ్లారపు సత్యనారాయణ, కోట్ల రామ్మోహన్ రెడ్డి, ఆలయ ధికారులు సాయిబాబు, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, కార్యదర్శి బాగుల అంజన్ రావు, గ్రామస్తులు ఆత్మకూరు కాంతారావు, పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాలకు జే కే సి ట్రస్ట్ వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఇటీవల మరణించిన వీఆర్ పురం అంబేద్కర్ కాలనీ కి చెందిన అల్లాడి కల్యాణి కుటుంబానికి జామల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు 3000 రూపాయలు అర్ధిక సహాయంని శుక్రవారం అందించారు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వినలిన మండలాల్లో ఏ నిరుపేద చనిపోయిన జమాల్ ఖాన్ ముందు ఉండి సహాయం చేయడం చలా గొప్ప విషయం అని కొనియాడారు. మాకు చేసిన సహాయం కు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు . అచంట శ్రీను. ముత్యాల శంకర్, ముత్యాల జలబాబు, పోరోహితులు మల్లది శేఖర్ శాస్త్రి, విష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిష్టాత్మక గోకులం పథకాన్ని కాకినాడ జిల్లాలో ప్రారంభించడం ముదావహం - కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శుక్రవారం పిఠాపురం రాజీవ్ గాంధీ మున్సిపల్ స్కూల్ ఆవరణలో సంక్రాంతి పండుగ పురస్కరించి నిర్వహించిన వేడకల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గోకులం ఫధకం ప్రారంభోత్సవం, పల్లెపండుగ %-% పంచాయితీరాజ్ ఉత్సవాల సభకు జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. ఈ వేడుకలకు విచ్చేసిన గౌరవ ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఆయన హార్ధిక స్వాగతం పలికారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి, ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ, చైర్మన్ తుమ్మల రామస్వామి గారికి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకి, జనసేన పిఠాపురం నియోజక వర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కి, ,గౌరవ ఇంచార్జ్ బి.కృష్ణం రాజు కి, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, విచ్చేసిన పాత్రికేయులకు మరియు ప్రజలందరికి ఆయి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గోకులం పథకాన్ని శుక్రవారం కాకినాడ జిల్లాలో పిఠాపురం నియోజక వర్గంలోని కుమారపురం గ్రామములో ప్రారంభిస్తున్నందుకు జిల్లా ప్రజల సంతోషాన్ని, ధన్యవాదాలను వారందరి తరపున గౌరవ ఉపముఖ్యమంత్రి గారికి తెలియజేసారు. ఈ వేడుకకు మంత్రులు, నేతల రాకతో జిల్లాలో సంక్రాంతి శోభ, పండుగ హేల ముందుగానే సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. రహదార్లు ప్రగతి జీవ నాడులని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో రహదార్లను అభివృద్ది చేసి గ్రామాల సీమలను సుందరంగాను, గ్రామీణ జీవనాన్ని సౌక్యవంతంగాను తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం క్రింద కాకినాడ జిల్లాలోని ఏడు నియోజక వర్గాలు, పెదపూడి, తాళ్లరేవు, కాజులూరు మండలాల్లో 151 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను 96 కోట్ల 47 లక్షల నిధులతో సిసి రోడ్లుగా అభివృద్ది చేసేందుకు 1,072 పనులు చేపట్టామన్నారు

# సహకార ఉద్యోగులకు జీవో నెంబర్ 36 పే స్కెల్ అమలు చేయాలి

## 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

ప్రజాభూమి,కాకినాడరూరల్

సహకార రంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ డీసీసీబి బ్యాంకు వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్ 36 ప్రకారం పే స్కేల్ అందరికీ అమలు చేయాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఈఓ ఆర్.వి.నరసింహారావు కు వినతిపత్రం అందించారు. అనంతరం నాగమల్లితోట జంక్షన్ వద్ద మనోహారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోట వెంకట రామయ్య, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కే ఆదినారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కే వి వి సత్యనారాయణ లు జి ఓ నెంబర్ 36 ప్రకారం వేతన సవరణ ఎాంటనే చెయ్యాలని, ఉద్యోగుల వయోపరిమితి 62 సం లు పెంచాలని, 2019 తరువాత నియమించిన ఉద్యోగు లను కొనసాగించాలని, వారికి మెడికల్ ఇన్స్యూరెన్స్ వర్తింప చెయ్యాలని, గ్రాట్యుటీ చట్టప్రకారం చెల్లించాలని, కంప్యూటరీకరణలో ఇబ్బందులు, పనివత్తిడి తగ్గించాలని, డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటు చెయ్యాలనే తదితర డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్తధర్నా చెయ్యడం జరిగుతుందని తెలిపారు.ఈ కార్యక్తమంలో ఎస్ నరసరాజు, జి. అప్పలరాజు, మేడిచర్ల రామలింగేశ్వర రావు, కుంపట్ల అయ్యప్ప నాయుడు, మట్టపర్తి జయరామ్, టి. సోమన్న, బి. లీలాకృష్ణ, సీఐటీయూ నాయకులు పలివెల వీరబాబు, అధిక సంఖ్య లో ఉద్యోగులు పాల్గొన్నారు.



# జోష్ పెంచిన యువత ఉత్సాహంగా ఆదిత్య కలర్స్.



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు రెండవ రోజు మరింత జోష్ గా సాగాయి.. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. విద్యార్థులు నృత్యాలతో చలికి సైతం చెమటలు పట్టేలా విద్యార్థులు ఉర్రూతలు ఊగించాయి. విదేశీ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో ఎంతో చూడముచ్చటగా ఉన్నారు. విద్యార్థినిల సంప్రదాయ నృత్యాలు మనసును కట్టిపడేశాయి. నవ్వులు పూయించిన స్కిట్ లు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ : మహిళలు,పురుషుల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెం లో పురుషుల విభాగంలో కె. ఎల్ యూనివర్సిటీ మహిళల విభాగంలో ఆదిత్య యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచాయి. కబడ్డీ ,వాలీ బాల్, ఫుట్ బాల్ త్రో బాల్ విభాగంలో పోటీలు హెూరా హెూరీ గా సాగాయి.. వివిధ విభాగాలలో గెలుపొందిన విజేతలకు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్,వివిధ విభాగాల డీన్స్ బహుమతులు అందజేశారు.



## ఘనంగా టిడిపి నాయకులు వెంకటపతి పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహం గోకవరం మండలం తంటికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎంపీయుపి స్కూల్ చైర్మన్ నాగం వెంకటపతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని వెంకటపతికి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, తంటికొండ మాజీ ఎంపీటీసీ గెద్దం బాబు, చింతల నాగు, గంటిపూడి శ్రీధర్, పాల్గొన్నారు.

## సాహితి స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు






ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేటలోని సాహితి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గులతో అలంకరించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆటపాటలు, నృత్యాలతో అలరించారు. భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ సంక్రాంతి యొక్క విశిష్టత విద్యార్థులకు తెలియజేశారు. సంక్రాంతి అంటే జూదాలు, కోడిపందాలు, మద్యం కాదని పండుగ అంటే కుటుంబ సభ్యులతో భోగి మంటలు వేసుకుని, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు ఆటపాటలతో సందడిగా చేసుకోవాలన్నారు. పండుగ సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పార్క్ సంస్థ సైబర్ ప్రో లాక్ రూరల్ ఇన్నోవేషన్ ప్రాజెక్టును ఆవిష్కరించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం స్పార్క్ సంస్థ సైబర్ ప్రో లాక్ రూరల్ ఇన్నోవేషన్ ప్రాజెక్టును ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్యప్రభా శుక్రవారం ఆవిష్కరించారు. స్పార్క్ సంస్థ అధ్యక్షులు సాయి సందీప్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై గ్రామస్థాయి నుండి అవగాహన కలిగి ఉండాలని ఈ ఇన్నో వెషన్ ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో ప్రత్తిపాడు నియోజకవర్గం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది దీని ద్వారా గ్రామస్థాయి నుండి సైబర్ నేరాలను అరికట్టే అవకాశం ఉందని సాయి సందీప్ అన్నారు ఈ ఆవిష్కరణకు స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్, సీఈఓ ప్రదీప్, మరియు అడ్వైజర్ డాక్టర్ విజయ్ బాబు పాల్గొన్నారు.

## ఏవీ నగరంలో వైకుంఠ ఏకాదశి పూజలు
### కనుల పండువగా రధోత్సవం

ప్రజా భూమి తుని



తొండంగి మండలం ఏవీ నగరం ఆధ్యాత్మిక శోభతో పులకరించింది. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఇక్కడ కొలువైన శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉత్తర ద్వార దర్శనం కోసం వేకువ జామునే పరిసర ప్రాంతాల భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. తొలుత వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ గ్రామ పెద్ద ఆలయ ధర్మకర్త కర్త యనమల నాగేశ్వర్రావు దంపతులు ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఉత్తర ద్వారం నుంచి తొలి దర్శనం నాగేశ్వరరావు దంపతులు చేసిన తర్వాత భక్తులు దర్శనాలు చేసుకున్నారు. మరోవైపు వేద ఘోష నడుమ వందలాది మంది భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారుముక్కోటి ఏకాదశి సందర్భంగా కనుల పండువగా రథోత్సవాన్ని నిర్వహించారు. సుగంధ పుష్పాలంకరణతో ముస్తాబు చేసిన రథంపై స్వామ అమ్మవార్లను వేదపండితులు ప్రతిష్ఠించిన తర్వాత రథోత్సవాన్ని యనమల నాగేశ్వర్రావు ప్రారంభించారుగోవింద నామస్మరణ నడుమ రథోత్సవం కనుల పండువగా సాగింది. భక్తులు స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## తుని రాజా గ్రౌండ్లో క్రీడా సంబరం
### క్రికెట్ టోర్నీని ప్రారంభించిన యనమల రాజేష్

ప్రజా భూమి తుని



క్రీడారంగాన్ని ప్రోత్సహించి తగిన మౌళిక వసతులు కల్పిస్తామని తుని నియోజకవర్గ సీనియర్ నేత యనమల రాజేష్ చెప్పారు. సంక్రాంత్రి సందర్భంగా తుని ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బ్యాటింగ్ చేసిన యనమల రాజేష్ టోర్నీ ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, అరవింద్ వర్మ,అప్పన రమేష్,అరిగెల నర్సింహమూర్తి, అల్లు రాజు, దూలం మురళి, బంటుపల్లి అన్వేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు

## రామచంద్రపురం సిఐగా వెంకటనారాయణ బాధ్యతలు....!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎం. వెంకటనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సిఐ గా బాధ్యతలు చేపట్టి స్థానిక విలేకరులతో మాట్లాడారు. శాంతిభద్రల పరిరక్షణలో భాగంగా సంక్రాంతి పురస్కరించుకుని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, అలాగే కోడిపందాలు జూధాలకు ఎటువంటి అనుమతులు లేవని ఆయన సందర్భంగా పేర్కొన్నారు.

## పిఠాపురంతో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి కూడా సహాయం సహకారాలు అందించాలి

### పవన్ కళ్యాణ్ కోరిన....ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన రాష్ట్ర అధ్యక్షులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జిల్లా ఎన్డీఏ శ్రేణులతో కలిసి మినీ గోకులం షెడ్లను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన పిఠాపురం హైస్కూల్లో బహిరంగ సభలో జిల్లాకి చెందిన ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ మన రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తార న్నారు. అంతటి ప్రాధాన్యత గల వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను, రైతాంగాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతుల సంరక్షణకు, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.



రైతులు వ్యవసాయంతో పాటు పశువులను, గొర్రెలను, మేకలను, కోళ్లను పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తా రన్నారు. అందులో భాగంగా
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా గోకులం షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. పశువుల సంరక్షణ కోసం , గొర్రెలు మేకలు, కోళ్ల పెంపకానికి అనువుగా ఉండేందుకు పెంపకం దార్లకు ప్రభుత్వ రాయితీపై మినీ గోకులం షెడ్లను నిర్మిస్తుందన్నారు.
తద్వారా పశువుల పెంపకం దారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. పశువుల అభివృద్ధి ద్వారా పాడి పరిశ్రమ కూడ అభివృద్ధి చెంది రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.
రైతుల సంక్షేమ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సత్య ప్రభ వివరించారు. రైతాంగానికి, పశువుల పెంపకం దారులకు ఎంతో ఉపయోగకరమైన ఈ మినీ గోకులం షెడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని రైతాంగము అందరిని ఆమె కోరారు. పవన్ కళ్యాణ్ లాంటి డైనమిక్ లీడర్, దూర దృష్టిగల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తులు మన నాయకులుగా ఉండడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరి నాయకుల కాంబినేషన్లో మన రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకెళ్తుందన్నారు.
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మేం కోరుకునేది ఒక్కటే నని మీ నియోజకవర్గం తో పాటు, మా ప్రత్తిపాడు నియోజకవర్గన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రత్తి పాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కోరారు.

## కాకినాడ డివిజన్లో కోడిపందాలు, జూద క్రీడలపై నిషేధం

### కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే కోడిపందాలు ఇతర జూద క్రీడలపై నిషేధం విధిస్తున్నామని కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు తెలిపారు. గురువారం మల్లిబాబు అద్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే సంప్రదాయ సంక్రాంతి పండగల నేపథ్యంలో కోడిపందాలు, జూద క్రీడల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకొను చర్యలపై చర్చించారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాబోయే



సంక్రాంతి పండుగ సీజన్లో కోడిపందాల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండల స్థాయిలో సంయుక్త తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలని సూచించారు. సంయుక్త తనిఖీ బృందములు నుండి తమ మండలం పరిధిలో అన్ని గ్రామాల్లో క్రమం తప్పకుండా పర్యటించి సంప్రదాయ సంక్రాంతి పండుగలను జరుపుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. సంయుక్త తనిఖీ బృందాలు సామాజిక మాధ్యమాలు ద్వారా కోడి పందేలు జరుగకుండా స్థానిక జంతు హింస నివారణ సంఘ సభ్యులను పోలీసు, స్వయం సహాయక బృందాలను, మహిళా పోలీసు, వీఆర్వో పంచాయతీ సెక్రటరీలను, వాలంటీర్లను సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారము చేయాలన్నారు. పోలీసు, రెవెన్యూ, మరియు ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించు కొన వలెనని తెలియ జేశారు. ఈ సమావేశంలో సమావేశంనకు తహశీల్దార్లు, సబ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మని సత్కరించి ననోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో శుక్రవారం నాడు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు అందరూ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ని మర్యాద పూర్వకంగా కలిసి, సాలువతో సత్కరించారు, ఎన్ టి ఏ కి సంభందించి డైరీ క్యాలెండర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్టిఏ సభ్యులు అందరూ వారికీ సంభందించిన కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ రోజు అధికారంలోకి రావడానికి నోబుల్ టీచర్స్ యొక్క పాత్ర ఘననీయంగా ఉంది. ఉపాధ్యాయులు రాష్ట్ర, దేశ అభివృద్ధికి ఎంతో



తోడ్పడతారు, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఫౌండేషనని, మంచి విషయాలు చెప్పడంలో రాష్ట్రం కోసం, ఉన్నత స్థాయిలకు ఎదుగుదలకు పునాదులు వీరేనని, విధ్యార్థులకు, ఉపాధ్యాయులకు అందరికీ మేలు కలిగే విధంగా విద్యా వ్యవస్థలో పలు విధానాలు ప్రవేశ పెడుతూ , ప్రదానంగా విధ్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉండే తీర్చిదిద్దే విధంగా గౌరవ విద్యాశాఖ మాత్యులు శ్రీ. లోకేష్ పని చేస్తున్నారని అదే విధంగా వారికీ కూడా ఏ విధమైన సమస్యలు ఉన్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్, సంఘ సభ్యులందరికీ కుటమీ ప్రభుత్వం చేయడానికి సిద్దంగా కలదని, అదే విధంగా ప్రభుత్వం దృష్టిలో పెట్టడానికి మేము కూడా వారికీ మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పర్తి సుబ్రహ్మణ్యస్వర రావు, రమణ మూర్తి, డి.దమ్మయ్య, వి.సూరిబాబు, ఎం.కొండల రావు స్వర్ణలత, పేర్రాజు, కే వి వి ఎస్ మోహన్ రావు, నాగరాజు, సూర్య వెంకట్ ప్రసాద్, పాల్ చరిస్తాపేర్, చక్రరావు, అనిల్ అరివింద్ కుమార్ మరియు పిఠాపురం ఎంఆర్సిస్టాఫ్ పాల్గొన్నారు.



## తత్వం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజా భూమి గండేపల్లి.

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గండేపల్లి మండలం పి నాయకంపల్లిలో తత్వం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సువర్ణ భారతి ప్రవచన మండపంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పి. నాయకంపల్లి, కె. నాయకంపల్లి,యల్లమిల్లి తదితర గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులు దిద్దారు. విజేతలకు మొదటి బహుమతి ఐదు వేలు,రెండవ బహుమతి మూడు వేలు,మూడవ బహుమతి వెయ్యి రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి పాపారావు , గ్రామానికి చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి -తాళ్లూరు వెంకటేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



ప్రజా భూమి గండేపల్లి.


వైకుంఠ ఏకాదశి ప ర్వ ది న o పురస్కరించుకుని గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలోని వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజాము నుండి భక్తులు ఉత్తర ద్వారం నుండి ఆలయంలోనికి ప్రవేశించే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య,మాజీ సర్పంచ్ పయిణ్ణి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శీలామంతుల వీరబాబు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు పొడుగు ప్రసాద ఆ చా ర్యు లు , భాస్కరాచార్యులు, రమేష్ ఆచార్యులు నేతృత్వంలో భక్తుల గోవింద నామ స్మరణల మధ్య సన్నాయి మేళ తాళాలతోనూ, కోలాటం నృత్యాలతోనూ స్వామివారిని హ్రస్వ, హంస,గరుడ,శేష, పల్లకీలపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, టిడిపి నాయకులు పోతుల మోహనరావు స్వామి వారిని దర్శించుకున్నారు.




## ప్రయోగాత్మక పరిజ్ఞానం సాంస్కృతిక నైపుణ్యాల వేదిక "స్ట్రైడ్స్ 2కె25"

### -ప్రగతి కళాశాల చైర్మన్ పరుచూరి కృష్ణారావు

ప్రజాభూమి గండేపల్లి.




ఇంజనీరింగ్ విద్యార్థులలో ప్రయోగాత్మక పరిజ్ఞానం సాంస్కృతిక నైపుణ్యాల వేదికగా గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "స్ట్రైడ్స్ 2కె25" నిలుస్తుందని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మెకానికల్ విభాగం "ఎరుడైట్ 2025" కు జెఎన్టియుకె అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఎమ్ కుమార స్వామి, సి. ఎస్.ఇ విభాగం "ఎక్రోజైన్ 2025",, కు జెఎన్టియుకె ప్రొఫెసర్ ఆఫ్ సి.ఎస్.ఇ.డాక్టర్ ఎన్ రామకృష్ణయ్య, సి.ఎస్.డి విభాగం "ఇ-డాటమ్ 2025" కు జెఎన్టియుకె అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.ఎస్.ఇ. డాక్టర్ ఎస్. ఎస్.ఎస్. ఎన్ ఉషా దేవి లు ముఖ్య అతిధులుగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. కళాశాల చైర్మన్ కృష్ణారావు మాట్లాడుతూ ఇటువంటి




సాంకేతిక సదస్సుల లో పాల్గొనడం ద్వారా సమన్వయ నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారుఇంజనీరింగ్ విద్యలో ప్రయోగాత్మక పరిజ్ఞానం తో పాటు సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందిచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి. హరినాథ్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్,డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె. సత్యనారాయణ, డీన్-ఆర్.డి. డాక్టర్ పి. మాచిరాజు, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డాక్టర్ ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వై.జయబాబు,వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గేమ్‌చేంజర్ సినిమా ముద్దొస్తు విడుదల కార్యక్రమం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదానికి గురై చరణ్ మణికంఠ మృతి చెందిన ప్రాంతాన్నిపరిశీలించిన పవన్ కళ్యాణ్

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



తూర్పుగోదావరి జిల్లా వేమగిరి వద్ద గేమ్ చేజర్ సినిమా ముందస్తు విడుదల కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన చరణ్, మణికంఠ ప్రమాదానికి గురైన మరణించిన ప్రాంతమైన రంగంపేట మండలం ముకుందవరం గ్రామం వద్ద సంఘటన స్థలాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఇతర అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను ఆయన తెలుసుకున్నారు.

## తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్సైట్లో ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టు కు దరఖాస్తు చేసుకున్న అర్హుల తాత్కాలిక జాబితా - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 'ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టుకు ఒప్పంద ప్రతిపాదికన పని చేసేందుకు అభ్యర్థుల నుంచి స్వీకరించిన వాటిలో దరఖాస్తులను పరిశీలించిన అనంతరం

అర్హుల తాత్కాలిక జాబితా సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఆమేరకు అర్హుల తాత్కాలిక జాబితా రూపొందించి తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్సైటు https:///eastgodavari.ap.gov.in లో పెట్టినట్లు తెలిపారు. ఈ అర్హుల తాత్కాలిక జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే జనవరి 10 నుంచి 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కలెక్టరేట్లోని పరిపాలన అధి కారి విభాగంలో తగిన ఆధారాలతో సమర్పించాలని కోరడం జరిగింది. వాటిని పరిశీలించిన తర్వాత అర్హుల తుది, అనర్హుల జాబితాలు వెబ్సైట్లో మళ్లీ పొందుపరుస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈలోగా ఎటువంటి ఫిర్యాదులు రానీ ఎడల ఆ జాబితాను అర్హత కలిగిన వాటిగా పరిగణనలోనికి తీసుకొవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఆదిత్య కలర్స్ లో జోష్ పెంచిన నిఖిల్ సిద్ధార్థ్

ప్రజా భూమి గండేపల్లి:




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యూత్ ఫెస్ట్ కలర్స్ కు ప్రముఖ హీరో నిఖిల్ సిద్ధార్థ్ పాల్గొన్నారు.కలర్ ఫుల్ గా జరుతున్న కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులలో మరింత జోష్ పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఎంతో ఆనందంగా ను ఈర్షగాను ఉంది అని అన్నారు. నేను ఇంజనీరింగ్ కళాశాల లో ఇటువంటి కలర్స్ లేవు అని అన్నారు. చదువుతో పాటు ఇటువంటి కలర్స్ లాంటి కార్యక్రమాలు కూడా ఎంతో అవసరం అన్నారు. తదనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించే వారి ఉత్సాహాన్ని మరింత నింపారు. హ్యాపీ డేస్ నుండి ఇప్పటివరకు 23 సినిమాలు తీశానని అదిత్యలో కిర్రాక్ పార్టీ సినిమా తీశానని ఆదిత్య యాజమాన్యానికి ఎంతో ఋణపడి ఉంటాను అని అన్నారు. ఆదిత్య యూనివర్సిటీ లో 10 దేశాలకు చెందిన విద్యార్థులు చదవడం గొప్ప విషయం అని అన్నారు. పిల్లలతో కలిసి ఆడి పాడి పలు ప్రశ్నలకు సరదాగా సమాధానాలు ఇచ్చారు.

## కాజులూరు తహసీల్దారుగా ఠాగూర్...!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



కాజులూరు మండల తహసిల్దార్ గా జి.ఆర్ ఠాగూర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, మండల విఆర్వోలు, మండల రెవెన్యూ సిబ్బంది మొక్కను అందజేసి స్వాగతం పలికారు . కొత్తగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఠాగూర్కాకినాడ రెవిన్యూ కార్యాలయంలో ఎవోగా పనిచేసి అక్కడ నుండి కాజులూరు తహసీల్దార్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇప్పటివరకు ఇక్కడ తాసిల్దార్ గా పనిచేసిన ఎల్ శివకుమార్ గత సంవత్సరం ఆగస్టు 11వ తేదీన కాజులూరు తాసిల్దార్ గా పనిచేసి గురువారం పదోన్నతిపై వి.ఆర్.పురంలో పోలవరం ప్రాజెక్టుకు భూసేకరణ నిమిత్తం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా ఇక్కడ నుంచి రిలీవై బదిలీపై అక్కడకు వెళ్లారు. ఆయనకు మండల రెవెన్యూ సిబ్బంది గురువారం ఈసందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.

## 12 న మెగా ముగ్గుల పోటీల్లో పాల్గొనండి....!విలువైన బహుమతులు గెలుచుకోండి.

### 13,14 తేదీల్లో మల్టిపుల్ ఎంటర్టైన్మెంట్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఈ నెల జనవరి 12 వింతేముంది ఆదివారం రామచంద్రపురం వి.ఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవ 2కె25 పేరుతో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోవాలని మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. సంక్రాంతి సంబరాలు మరింత ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 12 ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్, రెండో బహుమతిగా రిఫ్రిజిరేటర్ (ఫ్రిడ్జ్), మూడో బహుమతిగా ఫ్లాట్ ఎల్ ఇ డి కలర్ టీవీ అందించను మన్నారు. ఉత్సాహవంతులైన మహిళలు ఈ పోటీల్లో పాల్గొని మూడు రోజుల పాటు జరిగే మల్టిపుల్ ఈవెంట్ల ను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం : 80965 23666 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. అలాగే 13 న ఉదయం 7 గంటలకు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, కోలాటం, మధ్యాహ్నం 3 గంటలకు ఫ్లాష్ మాబ్, మ్యాజిక్ షో, సాయంత్రం 6:30 గంటలకు డాన్స్, పాటల పోటీలు, 14 న సాయంత్రం 6:30 గంటల నుంచి జబర్దస్త్ కామెడీ షో, ఢీ టైటిల్ విన్నర్స్ జానుతో డాన్స్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేసి ఉన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ ఈ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో, ప్రజలతో మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని మంత్రి సుభాష్ ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## మా కుటుంబానికి ఓ చరిత్ర ఉంది ..

**మీకేముందు .. గోరంట్ల లేకపోతే మీరెవరో జనానికి తెలుసా**
**ప్రజలు ఇచ్చిన అధికారంతో సామ్రాజ్యంలా ఫీలవుతున్నారు**
**రూ 10వేలు పెంచుతూ అగ్రిమెంట్ చేస్తామన్నారుగా చేయండి**
**-నా ఇల్లు ఎక్కడో తెలుసా? .. ప్రెస్ మీట్ పెడితే చంపేస్తారా?**
**బురదజల్లె కార్యక్రమాలు,బెదిరింపులు తగవు..**
**-అదిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ప్రవీణ్ చౌదరి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజలు ఇచ్చిన అధికారంతో మంచి చేయడానికి ప్రయత్నం చేయాలే తప్ప రోమన్ చక్రవర్తిలా తమదే సామ్రాజ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని సిటీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పేపర్ మిల్లు యూనియన్ నాయకుడు చిట్టూరి ప్రవీణ్ చౌదరి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు చేసిన విమర్శల కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పేపర్ మిల్లులో అసలు ఏం జరిగిందో, అక్కడ విధి విధానాలు ఏమిటో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేయడం అదిరెడ్డికి తగదని అన్నారు. 9వేలు రూపాయలు చొప్పున పెంచుతూ అగ్రిమెంట్ చేశారన్న విషయాన్నీ చెబితే ఇంటర్నేషనల్ పేపర్ మిల్లు గా ఉన్నపుడు చేసినట్లు ఇప్పుడు కుదరదని, తాము అంత భరించలేమని యాజమాన్యం చెప్పడంతో రూ 6వేల రూపాయల వరకు పెంచడానికి అంగీకరింపజేసామని ఆయన వివరించారు. అయితే తాము అధికారంలోకి వస్తే రూ 10 వేలు పెంచేలా అగ్రిమెంట్ చేస్తామని నమ్మబలికి రభస చేయడంతో అగ్రిమెంట్ ఆగిపోయిందని ప్రవీణ్ చౌదరి వివరించారు. అధికారంలోకి వచ్చారు కదా చెప్పినట్టు రూ 10 వేలు చేయొచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. పైగా నిన్నటి రోజున రూ 10,500 చేయిస్తామని అంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు.

పేపర్ మిల్లు పరంపర ఉద్యోగాలు అమ్ముకుని నేను భరత్ వాటాలు వేసుకున్నట్లు ఆరోపించడం అర్థరహితమని ప్రవీణ్ చౌదరి అన్నారు. అసలు పరంపర లో ఏమి జరిగిందో తెలుసా అని ఆయన ప్రశ్నించారు. దీనికి ఒక విధానం ఉందని ఆయన వివరించారు. ఇక 256మంది కార్మికుల్లో 220మందిని సీనియార్టీ , సూటబిలిటీ ప్రకారం పర్మినెంట్ చేయించామని ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు. ఎపుడూ కూడా 50మంది మించి పర్మినెంట్ కాలేదని, అయితే తాము ఎక్కువమందిని పర్మినెంట్ చేయించడంతో తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. మరోపక్క పర్మినెంట్ కానివాళ్లలో సహజంగానే అసంతృప్తి ఉంటుందని, దీన్ని బూచిగా చూపెట్టి ఇక్కడేదో చేసేశామని అనడం తగదని ఆయన అన్నారు .అధికారంలోకి వచ్చి 7నెలలు అయినా అగ్రిమెంట్ చేయకుండా సీఎం దగ్గర పంచాయితీ పెట్టారని ప్రవీణ్ చౌదరి అన్నారు. ఇక్కడ యూనియన్లు ఉన్నాయి కదా, వీళ్ళ ద్వారా సంప్రదింపులు జరిపి, అప్పుడు ఎగస్ట్రా డిమాండ్లు అక్కడ పెడితే బాగుంటుంది తప్ప మొత్తం పంచాయితీ అక్కడ పెడితే ఎప్పటికి అవుతుందని ఆయన ప్రశించారు.

జగదీశ్వరి రమ్మనమని ఫోన్ చేసింది వాళ్లేనని, వాళ్ళ పి ఏ నుంచి వచ్చిన ఫోన్ ఇందుకు సాక్ష్యమిదిగో అంటూ వాయిస్ వినిపించారు. ఎవరి వాయిస్ ఎలా ఉంటుందో అందరికీ ఎరుకేనన్నారు. ప్రెస్ మీట్ లు మాకు వ్యతిరేకంగా పెట్టడమేమిటని బెదిరించడం వింతగా ఉందన్నారు. ప్రెస్ మీట్ పెడితే చంపేస్తారా అని నిలదీశారు. పైగా మా ఇల్లు తెల్సు అని చెబుతున్నారని, నేను ఏమైనా టెర్రరిస్టునా , అని ప్రవీణ్ చౌదరి ప్రశ్నించారు. అయినా మా ఇల్లు రాజమండ్రిలో సగం మందికి తెలుసునని అన్నారు. మాట్లాడితే చరిత్ర గురించి చెబుతున్నారని, మాకు ఓ చరిత్ర ఉందని అన్నారు. మా తాతయ్య రెండు సార్లు రాజమండ్రి ఎమ్మెల్యేగా చేసారని, తొలి ఎమ్మెల్యేగా రికార్డు ఉందని ప్రవీణ్ చౌదరి గుర్తుచేసారు. నిజానికి గోరంట్ల బుచ్చయ్య చౌదరి లేకపోతే మీరెవరో జనానికి ఏం తెలుసారని ఆయన ఎద్దేవా చేసారు. రాజకీయ భిక్ష పెట్టిన గోరంట్లనే తూలనాడడం దారుణమని అన్నారు. చిట్ ఫండ్స్ వ్యాపారం మరో 40 శాతం పెరిగిందని చెబుతున్నారని, బెదిరిస్తే , పెరగదా అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

నన్ను పిలిపించింది కాకుండా నేను వాళ్ళ పార్టీలో చేరతానని చెప్పానని అనడం వింతగా ఉందని ప్రవీణ్ చౌదరి వాపోయారు. నిజానికి నన్నే పార్టీలో చేరమని అడగడంతో పాటు ఆయన వెనకే తిరగాలి తప్ప గోరంట్లతో , గన్ని కృష్ణతో కల్సి తిరగవద్దని కూడా కండిషన్ పెట్టారని ఆయన అన్నారు. నీకు ఇద్దరు పిల్లలు ఉన్నారు వాళ్ళ భవిష్యత్ ఏమిటో ఆలోచించావా అంటూ బెదిరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భరత్ హయాంలో తరచూ ఏదో కార్యక్రమం జరిగేదని, రోడ్లు వేయడం, పార్కులు, మోరంపూడి వంతెన వంటి కార్యక్రమాలు జరిగాయని ప్రవీణ్ చౌదరి చెప్పారు. ఆవిధంగా ఇప్పుడు ఏమీ చేయకుండా ఇసుక దందా వంటివి చూసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ నాయకులు ఎన్.వి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి నాయకులు ముప్పన ప్రభాకర్, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిబి 4 వరసల రహదారి పనుల పురోగతి పై క్షేత్ర స్థాయిలో ఉప ముఖ్యమంత్రి తనిఖీ

**గ్రామాల వారీగా పనుల పురోగతిని వివరించిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వారికీ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ సామర్లకోట – రాజానగరం ప్రధాన రహదారి మార్గం విస్తరణ, పటిష్ఠం చేసే క్రమంలో చేపట్టిన పనులు పురోగతి, తదితర అంశాలను వివరించడం జరిగింది.

సామర్లకోట – రాజానగరం ప్రధాన రహదారి మార్గం 4 వరసల రహదారిగా అభివృద్ధి కి చెంది 30 కిలో మీటర్ల లలో 16.29 కీ మి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉందని, ఇందు నిమిత్తం రూ.189 కోట్ల 87 లక్షల ప్రాజెక్ట్ అంచనాతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2017 లో పరిపాలన ఆమోదం తో 2018 లో అక్టోబరు నెలలో పనులు చేపట్టడం జరిగిందని, వీటిని 2021ఫిబ్రవరి లో పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ పనులను 2025 ఆగష్టు నాటికి పూర్తి చేసేలా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు వారు అనుమతి ఇవ్వడం జరిగిందని, ఆ మేరకు పనులని పూర్తి చేసే క్రమంలో చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు కలెక్టరు ప్రశాంతి వివరించారు. ఎస్టీ రాజపురం వద్ద కల్వర్టు నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించడం జరిగింది. రాజానగరం మండలంలో రాజానగరం, రాజానగరం ట్రంఫెట్, కానవరం గ్రామాలు, రంగంపేట మండలం లో రంగంపేట , వడీసలేరు , కోటపాడు, పెద రాయవరం , ఎస్టీ రాజ పురం గ్రామాల పరిధిలో ప్రతిపాదించిన పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న రూట్ మ్యాప్ ప్రకటనలో గ్రామాల వారీగా పనుల పురోగతి వివరించడం జరిగింది. పరిహారం చెల్లింపుల కు చెందిన బిల్లులు అప్లోడ్ చేసినట్లు తెలిపారు.

ఈ పర్యటనలో కలెక్టర్ పి ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డిఎస్పీ భవ్య కిశోర్, ఏపి రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సంస్కృతి ,సాంప్రదాయాలు కలబోతే సంక్రాంతి...!

**బిజెపి మండల అధ్యక్షులు శివాజీ.**
**అంద్రంగిలో బిజెపి ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు.**
**బిజెపి మండలం నూతన అధ్యక్షులు శివాజీకి సత్కారం.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.



మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కలబోతే సంక్రాంతి పండుగని కాజులూరు మండల బిజెపి నూతన అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఏ మేరకు శుక్రవారం కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో గ్రామంలోభారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ , మహిళా మోర్చా అధ్యక్షురాలు అలజింగి అర్జివేణి జిల్లా బిజెపి మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ ఆధ్వర్యంలో మహిళా మూర్తులతో రంగవల్లి పోటీలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల కలబోతే సంక్రాంతి అని, గత డిసెంబర్ 14 నుండి, వచ్చే భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ, పండుగలతో, ఒక నెలరోజుల పాటు మన సాంప్రదాయాల, ప్రకారం ప్రతి ఇంటి ముందు ముగ్గు వేయడం ఆ ముగ్గు ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాన్ని తెలియజేయడం, మహిళామణులకు అనాదిగా మన పూర్వీకుల నుంచి వస్తున్న ఒక మంచి సంప్రదాయమని, ఈ సాంప్రదాయాలను, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, ప్రజల్ని చైతన్య పరిచి మన సనాతన ధర్మం వైపు నడిపించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు .భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ తరపున మండల ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఈ సంబరాలను ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా మహిళలందరూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు శివాజీని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గ స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి, పూర్వపు మండల అధ్యక్షులు సలాది వీరబాబు ,మండల యువమోర్చా అధ్యక్షులు నిమ్మన రాజేష్, మహిళామూర్తులు ,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడరన్ విద్యాసంస్థల్లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు ....!

**చూపరులను అకట్టుకున్న విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.





రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాల, హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకేలా శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఆవరణలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యాసంస్థల ప్రాంగణమంతా సంక్రాంతిని ప్రతిబింబించే అందమైన రంగవల్లులతో చక్కగా ముస్తాబై మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముందస్తు సంక్రాంతికి తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి తెలుగు వారు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతి తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగం అని ఈసంధర్భంగా రావు పేర్కొన్నారు. అనంతరం హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంప్రదాయ పండుగలను తెలియజేయాలని




సంకల్పంతో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం పండుగల దేశమని, సంతోషం,సందడి కలిస్తే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్సాహంగా భోగిమంట వేసి సంక్రాంతి శోభను పట్టణానికి ముందుగానే తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం ఎం.చిట్టిబాబు, డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, మోడరన్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికాస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వికాస్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రఫియా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రఫియా మాట్లాడుతూ పండుగలు వారసత్వ సాంప్రదాయాలని , బంధాలను, బంధుత్వాలను కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని తెలిపారు. విద్యార్థులు ధరించిన సాంప్రదాయ దుస్తులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం పెంపొందించేవి క్రీడలు

ప్రజాభూమి,కమలాపురం



యువత ఆరోగ్యం తో పటు ఆత్మ విశ్వాసం తో ఉండటానికి ఎప్పుడు క్రీడలు ఆడటం ఆవరసమని అదేవిధంగా చదువుతోపాటు ఆటలు పాటలు మాటలలో నైపుణ్యం పెంపొందించాలని డిప్యూటీ తాసిల్దార్ రోసీనా హుస్సేన్, సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ యం కాలేజ్ అటానమస్ కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు.. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వాలీబాల్ పోటీలు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా వాలీబాల్ పోటీలు డిగ్రీ కాలేజ్ అటానమస్ నందు నిర్వహించారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న యువకులను ప్రోత్సహించటం కోసం ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించాహమని ఈ నెల 12 వ తేదీ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహిస్తామని కె.మణికంఠ తెలిపారు . ఉదయం జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పివి రమణ రెడ్డి,డాక్టర్ వినోద్ కుమార్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఈ పోటీలను ప్రారంభించినారు. ఈ పోటీలలో మొదటి విజేత సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ రెమ్ డిగ్రీ కాలేజ్ టీంకు నగదు బహుమతి 3000 తోపాటు ట్రోఫీని, సెటిఫికేట్లులను డిప్యూటీ తాసిల్దార్ రోసీనా హుస్సేన్ ఎస్.ఆర్.ఆర్.ఎం కాలేజ్ కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ అందజేశారు.. అలాగేరన్నర్స్ పి.వి.ఎస్.ఆర్.ఎమ్ కాలేజ్ విద్యార్థులకు 2000 రూపాయల నగదు బహుమతి తోపాటు ట్రోఫీని, సరిఫికేట్స్ జిల్లా యువ అధికారి కె.మణికంఠ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమర్ , పి ఈ టి ఖాదర్ రెడ్డి,అద్భుత కుమార్, ఓబయ్య చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంతాలలోని సుమారు 12 టీమ్స్ లు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ దేశమైన భారతదేశంలో ముఖ్యంగా రైతు పంట చేతకు వచ్చిన వేళ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని తెలిపారు. అలాగే కళాశాల డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భోగిమంటలతో భోగభాగ్యాలను సమకూర్చే పండగ సంక్రాంతి పండగ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి,కళాశాల డైరెక్టర్ నీరజ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల,పట్టణాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సీసీ రోడ్డు ప్రారంభించినపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల




మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పులివెందుల మండలంలోని ఈ. కొత్త పల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు శిలాఫలకంను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పులివెందుల మండల అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి రిబ్బన్ కట్ చేసి శుక్రవా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో పట్టణాలలో రోడ్ల పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయమై ఉండేవన్నారు. గ్రామాలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండేది అన్నారు.ఇప్పుడు ప్రతి గ్రామంలో రోడ్డు వేసేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా ఈ కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్లకు 11 లక్షల రూపాయలతో రోడ్లు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వ జీవులకు హరినామమే చరమ పరిష్కారం

### - పరమ పూజ్యశ్రీ శ్రీమద్ వేదవ్యాస ప్రియ స్వామి మహారాజ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



సర్వ జీవులకు హరినామమే చరమ పరిష్కారమని పరమ పూజ్య శ్రీమద్ వేదవ్యాస ప్రియ స్వామి మహారాజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇస్కాన్ మందిరంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తూ నేడు వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసిన పరమ పూజ్యశ్రీ శ్రీమద్ వేదవ్యాస ప్రియ స్వామి మహారాజ్ అద్భుతమైన ప్రవచనం ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న హరినామం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సర్వ జీవులకు హరినామమే చరమ పరిష్కారమని వివరిస్తూ దానికి ఉదాహరణగా శివుడు సైతం నిత్యం హరినామ స్మరణ చేస్తుంటే మనమెందుకు హరినామ స్మరణ చేయకూడదని ప్రశ్నించారు. హరి నామస్మరణ చేసిసర్వ సమస్యల నుంచి ప్రజలు బయటపడాలని సూచించారు. ఉదయం భగవంతుని దర్శనానికి వచ్చిన భక్తులందరికీ మహారాజ్ చేతులమీదుగా వెన్న లడ్డు ప్రసాదం వితరణ చేశారు. భాగవతం తరగతికి హాజరైన భక్తులందరికీ 6 రకాల ఏకాదశి ప్రసాదం వితరణ చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన ఒంటిమిట్ట కోదండ రామాలయం

### ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు
### వేకువజామునుంచే బారులు తీరిన భక్తులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:





వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శుక్రవారం నాడు ఘనంగా ఏకాదశి పూజలు నిర్వహించారు,వైకుంఠద్వారము గుండా కుటుంబ సమేతంగా దర్శనమిస్తున్న సీతారామ లక్ష్మణ మమూర్తులను దర్శనం కోసం భక్తులు వేకువ జామునుంచే బారులు తీరారు. వివిధ రకాల పూలు పండ్లతో అందంగా అలంకరించబడిన సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులు గరుత్మంతా వాహనంపై ఆ సీనులు కాగా ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటలకు పుర వీధులలో ఊరేగుతూ గ్రామ ప్రజలకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ఊరేగింపు వెంట తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఏర్పాటుచేసిన కోలాటాలు, చెక్క భజనలు భక్తులను అలరించాయి. దేవాలయంలో భక్తుల సహకారంతో ఏర్పాటుచేసిన పుష్పాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా తొక్కి సలాటలు జరగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఒంటిమిట్ట సీ ఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్, ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈ వో నటేష్ బాబు, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి హిందువులు ఎంతో పవిత్రంగా భావిస్తారు ఈరోజు అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటి. వేకువ జామున స్నానాలు ఆచరించి భక్తులు ఉపవాసం ఉండి, విష్ణుమూర్తిని పూజించడం ద్వారా మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ రోజున వైకుంఠ ద్వారం తెరుచుకుంటుందని నమ్మకం. భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని నమ్ముతారు. ముక్కోటి అంటే మూడు కోట్ల దేవతలు. ఈ రోజున ముక్కోటి దేవతలు విష్ణుమూర్తిని ఆరాధిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున ఉపవాసం ఉండడం వల్ల సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. భక్తులు తమ జీవితంలో చేసిన పాపాలకు పశ్చాత్తాప పడి, కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ఈ రోజును ఉపయోగిస్తారు. ఈ రోజున విష్ణుమూర్తిని భక్తితో ఆరాధించడం వల్ల మోక్షం లభిస్తుందని నమ్ముతారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా టు వీలర్, కార్ పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను నిలిపి వాహనాల దీని పోలీసులు నియంత్రించారు.

## కోదండ రామాలయాన్ని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండలం (ఏకశిలా నగర్) శ్రీ కోదండరామ స్వామి వారిని వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పుర్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు అనంతరం బయట జరిగే అన్నప్రసాదాల కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి కోదండ రాముని దర్శించుకోవడం మా భాగ్యమని స్టేట్ టెంపుల్ అయినందున భక్తులు దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి రావడం ఎంతో విశేషమని ఆలయ ప్రతిష్ట ఇంకా అభివృద్ధి చెందుతుం దని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకుమార్, టిడిపి నాయకులు సీనియర్ జర్నలిస్ట్ మోదగల నరసింహులు,టిడిపి సీనియర్ నాయకులు బివి రమణ, చింత గింజల సుబ్రహ్మణ్యం, కొత్తమాధవరం వెంకటరమణ, అడ్వకేటర్ నారాయణ, ఎంపీటీసీ నారాయణరెడ్డి, దున్నూతల రఘురాం రెడ్డి, సుంకేసుల చౌడయ్య, పలుకురు భాస్కర్, దత్తాత్రేయులు, విజయరామయ్య, రాచపల్లి మౌలాలి,, నంద్యాల వెంకటేశు, పాటయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపిటిసి నారాయణరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, టీ చిన్న,రాచపల్లి సుధాకర్ రాజు, దిలీప్, పందు, భాష,బాబు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల ప్రధమ విజేత చౌటిపల్లి ఎద్దులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పరిధిలోని ఉలిమెళ్ళ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీల్లో చౌటిపల్లికి చెందిన చంద్ర కోడె ఎద్దులు ప్రధమ బహుమతిని సాధించాయి.ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా ఉలిమెల్ల గ్రామ సమీపం లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామస్తులు నిర్వహించిన బండ లాగుడు పోటీలో పది గాండ్లు పాల్గొన్నాయి. వైఎస్ఆర్ సీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్.మనో హర్ రెడ్డి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఇందులో చౌటిపల్లి గ్రామానికి చెందిన చంద్ర కోడెలు 3524.4 అడుగులు లాగి ప్రధమ బహుమతిని, ఎంవీఎస్ ఆర్ బుల్స్ 3084.5 అడుగులు లాగి ద్వితీయ బహుమతిని,వేంపల్లి గ్రామానికి చెందిన రమణయ్య కోడలు 3004.8 ఆగులు లాగి తృతీ య బహుమతిని , రాజువారి పేట కు చెందిన శ్రీకాంత్ రెడ్డి కోడెలు 2730 అడుగులు లాగి నాలుగవ బహుమతిని ,వరదాయపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు కోడెలు 2688.3 అడుగులు లాగి ఐదవ బహుమతిని పొందాయి.మొదటి బహుమతిని పొందిన చంద్ర కు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు మీదుగా 50 వేల నగదును గ్రామస్తులు కె గోపాల్ రెడ్డి,గజ్జల వెంకట సుబ్బారెడ్డి, బి జనార్దన్ రెడ్డి, ఏ శ్రీనివాస రెడ్డిలు అందించారు.రెండవ బహుమతి 40 వేలు, మూడ వ బహుమతి 30 వేలు నాల్గవ బహుమతి 20 వేలు,ఐదవ బహుమతి 10 వేలు నగదును గ్రామస్తులు విజేతలకు అందచేశారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి,కౌన్సిలర్ కోడి రమణ, జెసిఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్, గ్రామస్తులు, నిర్వాహకులు గోపాల్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పోరుమామిళ్ల శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులు ముత్యాల ముగ్గులు, రకరకాల అలంకారాలతో పాఠశాల ఆవరణ మొత్తాన్ని అలంకరించారు మరియు హరిదాసులు, గంగిరెద్దులు ,బుడబుక్కల వాళ్ళ వేశాలలో దృశ్య ప్రదర్శన కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ ఆర్ రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతుల పండుగని ఇంతకాలం రైతులు పడిన శ్రమకు ఈ పండగ నిదర్శనం అని తమతోపాటు వ్యవసాయంలో భాగమైన పశువులను ఈ పండుగ పర్వదినాన అలంకరించి వాటిని దైవంగా పూజిస్తారని తెలియజేశారు. అలాగే కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ భోగి సంక్రాంతి కనుమ అనే మూడు రోజుల పండుగను ఎందుకు జరుపుకుంటారు ప్రతి ఒక్క రోజు ప్రాముఖ్యతను విద్యార్థులకు విపులంగా తెలియపరుస్తూ ఇలాంటి కార్యక్రమం చేయడంలో పాఠశాల ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ మన సంస్కృతికి సాంప్రదాయానికి నిలయమైన ఇలాంటి పండుగలను విద్యార్థులు ఎప్పుడు మర్చిపోకూడదని ఇలాంటి పండుగలలో స్త్రీ యొక్క పాత్ర గొప్పతనని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు ,తల్లిదండ్రులు వివిధ రకాల సాంప్రదాయమైన వస్త్రధారణంలో పాల్గొని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అర్హులైన వారికి సాగు భూమి, ఇంటి పట్టా దక్కేంతవరకు సిపిఐ పోరు ఆగదు

### ప్రతిపేదవారికి ఇళ్ళు,స్థలం ఇవ్వాల్సిందే సీపీఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలంలోని ఇళ్ళు లేని ప్రతి పేద వానికి ఇంటి పట్టాలు, గ్రామీణ ప్రాంతాల్లో 0.03సెంట్లు, పట్టణప్రాంతాల్లో 0.02 సెంట్లతోపాటు బద్వేలు నియోజకవర్గంలోని ప్రతిపేదకుటుం భానికి 2 ఎకరాల ప్రభుత్వ బంజరు భూమిని ఇవ్వాల్సిందేనని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ , పట్టణ సహాయ కార్యదర్శి కేశవులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పేదలకుఇంటి స్థలాలు, భూములు ఇవ్వాలని అంబేద్కర్ సర్కిల్ నందు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా నిర్వహించి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో32 లక్షల మందికిఇంటి పట్టాలు ఇచ్చి , వారిగృహాలకు1.80 లక్షలరూపాయలుమాత్రమెప్రభుత్వం నుండి డబ్బులు అందివ్వడం జరిగిందన్నారు.వీటిని40 శాతం మంది కూడా ఇళ్ళు నిర్మాణం చేయ లేకపోయారు. ప్రదానకారణం గ్రామీణ ప్రాంతాల్లో 0.1.50 సెంట్లు (ఒకటి న్నర సెంట్లు), పట్టణ ప్రాంతాల్లో 0.1.25 సెంట్లు ఇవ్వడం జరిగింది. అవి కూడా పట్టణానికి దూరంగా కొండలు, గుట్టలు, స్మశానంలో ఎవరు సంచరించని నిర్మానుష ప్రాంతాల్లో ఇవ్వడం వలనభయపడి నిర్మాణా లు చేయలేదన్నారు. కొందరి ఇళ్ళు అర్థాంతరంగా ఆగిపోయాయి . నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామీ ణ ప్రాంతాల్లో 0.03 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 0.02 సెంట్లు అర్హులైన ప్రతి పేదవానికి ఇంటిస్థల ముకేటాయించి, నిర్మాణా నికి 5 లక్షల రూపాయలు జిఆర్థికంగా సహాయం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పేద ప్రజలకు ఉండేందుకు ఇంటి స్థలం తో పాటు ఇళ్ళు మంజూరు చేయా లని కోరారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామరెవెన్యూ పొలంలో సర్వేనెంబర్1008/2ఎ1లో నివాసం ఉంటున్న తిరుపతిరెడ్డి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇంటి నిర్మాణాలకు ఉచితంగా ఇసు క, ఇటుకలు అందించి,సిమెంట్. కంకర,కడ్డీలు అందు బాటులో ఉండేవి దంగా చూడాలన్నారు.ఈకార్యక్ర మంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, సనమాల చెన్నయ్య, ప్రసాద్,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా,పీరయ్య,సఫా, మండల నాయకులు వెంకటేశ్వర్లు, బెల్లం బాషా, రమేష్, రాబియమ్మ,, చంద్ర, ప్రభాకర్, శ్రీనివాసులు, రవీంద్ర, బాలమ్మ,పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## క్యాన్సర్ బాధితుడికి మండల ఉపాధ్యాయుల ఆర్థిక సాయం.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న షేక్ ముస్తఫా క్యాన్సర్ వ్యాధితో పలు సంవత్సరాలుగా బాధపడుతున్నారు. 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా సేవలు అందించారు. ఇతనికి ఇటీవల లక్ష మందిలో ఒకరికి వచ్చే కార్సినోమా క్లియర్ సెల్ క్యాన్సర్ ముక్కుకి సోకింది. దీంతో రోజుకు దాదాపుగా 15 నుంచి 20 వేల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే దాదాపుగా 20 లక్షల పైగా ఖర్చు చేయడం జరిగింది. ఆ ఉపాధ్యాయుడి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఓబులాపురం, వెంకటాపురం గ్రామ ప్రజలతోపాటు లేపాక్షి మండలంలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు , గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది కలిసి ఎంఈఓ 1 నాగరాజు , ఎంఈఓ 2 కుళ్లాయప్ప ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలు విరాళాలు సేకరించి ముస్తఫా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ 1 శ్రీ నాగరాజు నాయక్ మాట్లాడుతూ, మండలంలోని ఉపాధ్యాయులందరూ తమంతకు తాము స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి ముస్తఫా ఆరోగ్యం బాగుపడాలని కోరుకోవడం జరిగిందని, ఇదే విధంగా అందరూ ఐకమత్యంగా కష్టకాలంలో ఒకరికొకరు సహకారం అందజేయాలని తెలిపారు. అలాగే ముస్తఫా ఆరోగ్యం త్వరగా బాగుపడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్ ఖాన్, రియాజ్ ,తిమ్మయ్య, సాయినాథ్, రామలింగం ,సురేష్, హిదాయితుల్లా ఖాన్ ,శ్రీనివాస్ రెడ్డి ,రమణ, కిషోర్ ,విజయ శేఖర్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు లేని పేదలకు రెండు సెంట్లు స్థలం కేటాయించాలి

ప్రజా భూమి ,లేపాక్షి



మండల పరిధిలో ఇళ్ళులేని నిరుపేదలకు రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని మండల సిపిఐ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర సిపిఐ పార్టీ పిలుపు మేరకు కార్యక్రమం చేపట్టిందని శివప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో ఇల్లు లేని నిరుపేదలు పలువురు ఉన్నారన్నారు. అయినా వారికి ఇళ్లపట్టాలని ఇచ్చేందుకు అధికారులు సహకరించడం లేదని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లోబడి ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తున్నట్టు ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఇల్లు లేని నిరుపేదలకు మండల వ్యాప్తంగా అందరికీ రెండు సెంట్లు చొప్పున స్థలాన్ని మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఇళ్ల పట్టాలను మంజూరు చేయకపోతే దశల వారీగా సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్, వెంకటేష్ లతోపాటు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక కాలమానిని విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని శుక్రవారం విడుదల చేశారు. పట్టణంలోని చైతన్య నగర్ లో ఉన్న పీపుల్స్ క్లినిక్ లో జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, డాక్టర్ ఈటి రామ్మూర్తి తదితర జె.వి.వి ప్రతినిధులు క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈటి రామ్మూర్తి మాట్లాడుతూ, ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. అదే విధంగా ప్రజల్లో మూఢనమ్మకాల నిర్మూలనకు, సత్యాన్వేషణకు, జిల్లా సమగ్రాభివృద్ధికి, నిత్యజీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక్కో నెలకు ఒక్కో శాస్త్రవేత్త జీవిత విశేషాలు, వాతావరణ సమస్యలు, గ్లోబల్ వార్మింగ్ అరికట్టడం తదితర విషయాలపై ఈ కాలమానిని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు జిఆర్ శ్రీనివాసులు, అతావుల్లా, మురళీమోహన్, ఉగ్రప్ప, గంగిరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ జడ్ ఎమ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ లో ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ జోనల్ మేనేజర్ (జెడ్ ఎమ్) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పార్క్ మరింత పొడిగింపునకు ఏమైనా అవకాశం ఉందా? అంటూ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకోసం గ్రౌండ్ వాటర్ అందుబాటులో ఉన్న 100 ఎకరాల భూమిని గుర్తించాలని తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోహన్ కుమార్, ఏపీఐఐసి మేనేజర్ సాగర్, ఏపీఐఐసి అధికారులు, పాల్గొన్నారు.

## 100 ఎకరాల్లో అదనంగా ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు

**-ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

ప్రజాభూమి, రాప్తాడు :



ఏపీఐఐసి పరిధిలో 100 ఎకరాల్లో అదనంగా ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయడంలో భాగంగా శుక్రవారం రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్దనున్న ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద అదనంగా ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనంగా 100 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. అదనంగా ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్క్ లో రోడ్, ఎలక్ట్రిసిటీ, డ్రైన్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థల సేకరణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ గ్రౌండ్ వాటర్ పరిస్థితి ఎలా ఉంది, ఎంత స్థలం అందుబాటులో ఉంది తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ లో ఉన్న కొన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమారి, ఏపీఐఐసి మేనేజర్ సాగర్, సర్వేయర్ రామాంజనేయులు, వీఆర్వోలు చక్రధర్,గీత, సాయిపాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి: స్వాగతం పలికిన ఆర్డీవో ఆనంద్ కుమార్

### లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం

ప్రజాభూమి, లేపాక్షి

శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయాన్ని కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, లేపాక్షి మండల సౌజన్య లక్ష్మి పుష్పగుచ్ఛాలను అందజేసి కేంద్ర మంత్రి దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మంటపం, సీతమ్మ పాదం, నాట్యమంటపంలోని శిల్పాలు, పై కప్పుకు వేసిన తైల వర్ణ చిత్రాలు, శతపత్ర కమలం, వేలాడే స్తంభం చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు మహాద్భుతమని



పేర్కొన్నారు. ఇంతవరకు తాను ఇంత గొప్ప శిల్పకళా సంపద తాను చూడలేదని తెలిపారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు విశేష పూజలను చేశారు. అనంతరం రఘునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ కుమార్ మంత్రిని ఆలయ మర్యాదలతో



సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, పురావస్తు శాఖ సహాయకులు రాము తదితరులు ఉన్నారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి నంది విగ్రహాన్ని ఆయన సందర్శించారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉండాలి

**ముక్కోటి ఏకాదశి సందర్భంగా నగరంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాట్లను క్యూలైన్లలోకి వెళ్లి పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

ప్రజాభూమి, అనంతపురం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అనంతపురం నగరంలోని పాత ఊర్లో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్యూలైన్లలోకి వెళ్లి భక్తులతో ప్రభుత్వం కల్పించిన ఏర్పాట్లు, సౌకర్యాల పట్ల వివరాలు ఆరా తీశారు. ఏర్పాట్లు



బాగున్నాయా, మంచినీరు ఇస్తున్నారా అంటూ భక్తులను అడగగా, భక్తులు కూడా సంతృప్తికరంగా ఏర్పాట్లు చేశారని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం లేకుండా దేవాలయం వద్ద ఏర్పాట్లు ఉండాలన్నారు.



క్యూలైన్లో భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని, వారికి ఎప్పటికప్పుడు మంచినీరు అందించాలన్నారు. నగరంలోని దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాస రావు, తహసీల్దార్ హరికుమార్, భక్తులు, పాల్గొన్నారు.

## చెట్లను నరికే విష సంస్కృతి సరికాదు - వెంకటశివుడు యాదవ్, ఆలం నరసానాయుడు

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్ నాయుడు తోటలో 1000 కి పైన అరటి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు అక్కడికి వెళ్లి అరటి చెట్లు నరికివేతకు గురైన తోటను పరిశీలించారు. కన్న బిడ్డల్లా పెంచుకున్న అరటి చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలాన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరంగయ్య, శ్రీరామరెడ్డి,శివశంకర రెడ్డి , బాబు పుట్లూరు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## హెల్పర్లకు వర్కర్లుగా పదోన్నతులు కల్పించాలి -వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమగ్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి హెల్పర్లకు కార్యకర్తలుగా పదోన్నతులు కల్పించాలని ఆ సంఘం కార్యకర్తలుగా పదోన్నతులు కల్పించాలని ఆ సంఘం ప్రతినిధులు అరుణ, శోభ విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, అయితే అర్హత ఉన్న హెల్పర్లకు కార్యకర్తలుగా పదోన్నతులు ఇవ్వకుండా నోటిఫికేషన్ జారీ చేయడం తగదన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన



నోటిఫికేషన్ కు సంబంధించి సమయం కూడా చాలా తక్కువగా ఉందన్నారు. శనివారం నుండి వరుసగా ఐదు రోజులపాటు సెలవు రోజులు కావడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి అర్హత కలిగిన సహాయకులకు కార్యకర్తలుగా పదోన్నతులు కల్పించి మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతల ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి

**- వైకుంఠ ఏకాదశి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ఆకాంక్ష**
**- నగరంలోని ప్రధాన వైష్ణవ ఆలయాల్లో పూజలు**

ప్రజాభూమి, అనంతపురము

ముక్కోటి దేవతల ఆశీస్సులు అనంతపురం నగర ప్రజలపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయన నగరంలోని పలు వైష్ణవ ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం మీదుగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పాతూరు చెన్నకేశవస్వామి ఆలయం, శ్రీకంఠం సర్కిల్లోని వెంకటేశ్వర స్వామి, హౌసింగ్ బోర్డు వెంకటేశ్వరస్వామి ఆలయాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి అర్చకులు ఆలయ మర్యాదలతో



స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులనడిగి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. అక్కడున్న పోలీసులకు, ఆలయ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తినివ్వాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయాల వద్ద పోలీసులు, నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని.. గత రెండుమూడు రోజులుగా ఎంతో శ్రమించారని అన్నారు. వేలాది మంది ఆలయాలకు వస్తున్నా.. ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశారన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాల వద్ద సంయమనంతో ఉండాలని.. కాస్త ఆలస్యమైనా అందరికీ దర్శనం కలిగేలా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఎవరూ తొందరగా వెళ్లాలని తోపులాటలు చేసుకోవద్దని నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.




## గోవిందా... గోవిందా..

**-వెంకటరమణ స్వామి నామస్మరణతో పులకరించిన భక్తులు**
**-ఉత్తర ద్వారా దర్శనం కోసం బారులు**
**-దేవాలయాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటరమణ స్వామి దేవాలయాలు భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండి దేవాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు దేవాలయాల వద్ద బారులు తీరారు. పట్టణంలో అతి పురాతన ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో మూలవిరాట్ వెంకటరమణ స్వామిని స్వర్ణకవచాలతో అలంకరించారు. దీనికి తోడు ఉత్తర ద్వారంపై వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కూర్చోబెట్టారు. అదే విధంగా దేవాలయంలోని మూలవిరాట్ ను సైతం ప్రత్యేకంగా అలంకరించారు. అదే విధంగా మున్సిపల్



కార్యాలయం సమీపంలోని శ్రీనివాస మందిరంలో సైతం మూలవిరాట్ ను ప్రత్యేకంగా పుష్పాలంకరణ నిర్వహించి పూజలు నిర్వహించారు. అదే విధంగా విద్యానగర్ లో వెలసిన కళ్యాణ వెంకటరమణ స్వామి, బాలాజీ నగర్ లో వెలసిన వెంకటరమణ స్వామి, లక్ష్మీపురం బాలాజీ దేవాలయంలో సైతం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ చేశారు. దీనికి తోడు పట్టణంలోని షిరిడి సాయిబాబా, శివాలయం, గాయత్రీ దేవాలయం, వేణుగోపాలస్వామి, సూగూరు ఆంజనేయ స్వామి తదితర దేవాలయాల్లో సైతం ఉత్తర ద్వారాలను తెరచి దాని గుండా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారుజాము నుండి రాత్రి వరకు ఆయా దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, డిఈ రమేష్ కుమార్, బేవిన హళ్లి ఆనంద్ కుమార్, అమర్నాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677